JAYABHERIDAILY.COM

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

మేడ్చల్ - మల్కాజిగిరి | ఆదివారం 19-07-2026

Medchal - Malkajgiri | Sunday 19-07-2026

Follow: jayabherinews

సంపుటి : 03 | సంచిక : 48

పేజీలు : 8 | వెల : 5

Vol. 03 | Issue 48 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me

jayabheripaper@gmail.com





## టీహబ్ బేబీ 'స్కైరూట్' చరిత్ర సృష్టించింది : కేటీఆర్

- మోదీ దార్శనికతకు, భారతీయ ప్రతిభ కు ప్రతీక: విక్రమ్-1 రాకెట్ విజయంపై పవన్ కల్యాణ్

జయభేరి, హైదరాబాద్, జూలై 18 :

హైదరాబాద్ సరూర్ నగర్ వేదికగా జరిగిన 'యువ సంగ్రామ సదస్సు'లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇవాళ నమోదైన కీలక అంతరిక్ష విజయాన్ని పంచుకున్నారు. దేశంలోనే తొలిసారిగా శ్రీహరికోట నుంచి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్ 1' విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ అద్భుత రికార్డు సృష్టించిన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ మరెక్కడో కాదు.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'టీహబ్' వేదికగానే పురుడు పోసుకుందని గర్వంగా ప్రకటించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు పూర్తయిన తరుణంలో... దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ ఒక ప్రైవేట్ రాకెట్‌ను అంతరిక్షంలోకి పంపిన ఘనత స్కైరూట్ కంపెనీకే దక్కుతుందని కేటీఆర్ కొనియాడారు. మన హైదరాబాద్‌లోని టీ హబ్ వేదికగా స్టార్టప్‌గా ప్రస్థానం మొదలుపెట్టిన ఒక సంస్థ, ఇవాళ ప్రపంచ స్థాయిలో దేశం గర్వించేలా ఎదగడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. శ్రీహరికోట సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ప్రయోగం అత్యంత విజయవంతంగా ముగిసిందని కేటీఆర్ తెలిపారు.

...మిగతాది 2 లో



2 లో

# కాంగ్రెస్ పై కేటీఆర్ ఫైర్

- రేవంత్ గుర్తు పెట్టుకో.. నీ క్లైమాక్స్ హిట్లర్ కంటే దారుణంగా ఉంటుంది
- కాంగ్రెస్ నేతలు ఉద్యోగాల క్యాలెండర్‌ను పక్కనపెట్టి జేబులు నింపుకోవడంపైనే దృష్టి
- 'యువ సంగ్రామ' సదస్సులో మాట్లాడిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

జయభేరి, హైదరాబాద్, జూలై 18 :

తెలంగాణలో ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ఉద్యోగ 'నోటిఫికేషన్ల' స్థానంలో 'లూటిఫికేషన్లు' చేస్తున్నారని విమర్శించారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన 'యువ సంగ్రామ' సదస్సులో మాట్లాడిన ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "రేవంత్ గుర్తు పెట్టుకో.. నీ క్లైమాక్స్ హిట్లర్ కంటే దారుణంగా ఉంటుంది" అని హెచ్చరించారు "ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క. యువతకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శిస్తూ హైదరాబాద్ శివారులోని సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ సభ ఏర్పాటు చేసింది. యువ సంగ్రామ సదస్సు పేరుతో నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, ఇకపై గతంలో చేసిన తప్పులు పునరావృతం కావని చెప్పుకొచ్చారు. నిరుద్యోగుల బాధ్యత తానే తీసుకుంటానని కూడా వెల్లడించారు.తెలంగాణ వచ్చిన తర్వాత చాలా జాగ్రత్తగా రాష్ట్రాన్ని పాలించామన్నారు కేటీఆర్. ఈ క్రమంలో చాలా తప్పులు జరిగాయని ఒప్పుకున్నారు. ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామన్నారు. కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోయిన వారంతా ఇప్పుడు ఇంటింటికీ వెళ్లి చెప్పాలని పిలుపునిచ్చారు.లే కాంగ్రెస్ నేతల మాటలు నమ్మలేదని చెప్పి ఢిల్లీ నుంచి నేతలను తీసుకొచ్చి ఇక్కడ యువతను మోసం చేశారని అన్నారు. ఇప్పుడు వారంతా ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. దమ్ముంటే ఇప్పుడు అశోక్‌నగర్‌కు రావాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేసిన నోటిఫికేన్స్‌ను తాము భర్తీ చేసిన ఉద్యోగాలుగా ప్రచారం చేసుకుంటుందని కేటీఆర్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్టు నోటిఫికేన్స్‌తో నిరూపిస్తూ తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. "వివిధ యూనివర్శిటీ నుంచి తరలి వచ్చారు. వివిధ కోచింగ్ సెంటర్‌ల నుంచి తరలి వచ్చారు. యువశక్తి శివమెత్తితో పోరాటాలు పోటెత్తుతాయి.



## అందెశ్రీకి పుష్పాంజలి

**"అందెశ్రీ.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు కవిగా, గాయకుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా పరిచయం ఉండొచ్చు.. కానీ నాకు మాత్రం ఉద్యమకారుడే కాదు.. అందెశ్రీ నాకు ఒక ఆత్మబంధువు" అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "అందెశ్రీ గానంలో ఉన్న గొప్పతనం, వారి గళంలో ఉన్న స్ఫూర్తి.. ఈనాడు నేను రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నానంటే... ఆ స్ఫూర్తి నాలో రగిల్చిన మాట నిజం.." అని భావోద్వేగంతో చెప్పారు.**

జయభేరి, హైదరబాద్, జూలై 18 :

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ జయంతి సందర్భంగా ఘట్‌కేసర్‌లో వారి స్మృతి వన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అందెశ్రీకి పుష్పాంజలి ఘటించారు. భార్య మల్లుబాయి, కుమార్తెలు వాక్కులమ్మ, వెన్నెల, వేకువ కుమారుడు దత్తుల సమక్షంలో స్మృతివన నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమి పూజ నిర్వహించారు.

...మిగతాది 2 లో



# రౌడీయిజం చేస్తే తాట తీస్తాం

- మార్చి 2027 నాటికి పోలవరం పూర్తి
- ఏపీలో కరవు అనే మాటే లేకుండా చేస్తామని భరోసా
- శాంతిభద్రతల పరిరక్షణపై రాజీలేని పోరాటం
- చంద్రబాబు మాస్ వార్నింగ్

జయభేరి, విజయవాడ, జూలై 18 :

ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి వంద శాతం పూర్తి చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా గుడివాడలో పర్యటించిన ఆయన, అక్కడ జరిగిన 'స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర' బహిరంగ సభలో మాట్లాడుతూ.. పోలవరం నిర్మాణ పనులను కూటమి ప్రభుత్వం అత్యంత శరవేగంగా ముందుకు తీసుకెళుతోందని ప్రకటించారు. గతంలో తాము కేవలం 12 నెలల రికార్డు కాలంలోనే పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలోని నదులన్నింటినీ అనుసంధానం చేయడం ద్వారా ఏపీలో కరవు అనే మాటే లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుపై స్పందిస్తూ.. ఈ నెల నుంచే రాష్ట్రంలో 'తల్లికి వందనం' పథకాన్ని ప్రారంభించబోతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. కృష్ణా జిల్లాకు ఎంతో ఘనమైన చారిత్రాత్మక నేపథ్యం ఉందని కొనియాడిన ముఖ్యమంత్రి, అభివృద్ధిలోనూ ఈ ప్రాంతాన్ని ముందంజలో ఉంచుతామన్నారు. కేవలం ప్రాజెక్టులే కాకుండా నగరాలు, గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు 'చెత్త నుంచి సంపద సృష్టి' చేయడమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు.

...మిగతాది 2 లో

# బండి, ఈటెల మధ్య సయోధ్య

- రంగంలోకి దిగిన అధిష్టానం



2 లో

జయభేరి, హైదరబాద్, జూలై 18 :

తెలంగాణలో అధికారంలోకి రావాలని చాలా కృతనిశ్చయంతో ఉన్న బీజేపీ దిద్దుబాటు చర్యలకు దిగింది. ఇప్పటికే వేరే పార్టీల నుంచి నేతలను ఆహ్వానించాలని చెప్పిన హైకమాండ్, నేతల మధ్య విభేదాలపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా సీనియర్ నేతలు ఎవరికి వారుగా ఉంటున్న తీరుపై అసహనంతో ఉంది. అందుకే వారిని ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ముఖ్యంగా బీసీ వర్గానికి చెందిన ఈటల రాజేందర్, బండి సంజయ్ మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించాలని చూస్తోంది. అందుకు పార్టీ దూగా ఉన్న అభయ్ పాటిల్ జోక్యం చేసుకున్నారు. ఇద్దరి నేతలతో మీటింగ్ ఏర్పాటు చేసినట్టు సమాచారం.

▶▶ మొదటిపేజీ తరువాయి

## కాంగ్రెస్ పై కేటీఆర్ ఫైర్

మీరు గళాలు గర్జిస్తే ప్రభుత్వాలు కూలిపోతాయి. రేపటి తరాన్ని దగా చేయవచ్చునా, ఒక మహాద్రోహాన్ని, జరిగిన మోసాన్ని గుర్తు చేసుకొని మోసకారులకు బుద్ధి చెప్పడానికి ఈ సమావేశం. ఇదే ప్రాంతంలో దగా జరిగింది. కాంగ్రెస్ 2023లో మీటింగ్ జరిగింది. ప్రియాంకా గాంధీ ఫేక్ కాగితం విడుదల చేశారు. దాన్ని యూత్ డిక్లరేషన్ అని పేరు పెట్టారు. యూత్ డిక్లరేషన్‌లో 24 హామీలు ఇచ్చారు. ఒక్కటి కూడా నెరవేరలేదు. ఇంత మోసం చేసే వారిని ఏం అందామో ఆలోచించండి. జిత్తుల మారిన కాంగ్రెస్ యువతరాన్ని మోసం చేసింది. చైతన్యవంతులైన ప్రజలు కాంగ్రెస్ చేతిలో మోసపోయారు. ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసిన నిరుద్యోగులు ఇప్పుడు బాధపడుతున్నారు. రెచ్చగొట్టి ఓట్లు వేయించుకొని నమ్మి నట్టేట ముంచిన వారికి బెల్ట్ ట్రీట్‌మెంట్ ఇద్దామా? యువతరంతో పెట్టుకుంటే కొన్ని తరాలు పుట్టగతులు లేకుండా పోతారనే మెసేజ్ వెళ్లాలి" అని అన్నారు. నిరుద్యోగ యువతతో పెట్టుకున్న రేవంత్ రెడ్డికి హిట్లర్ కంటే దారుణమైన పతనం ఉంటుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బాగుపడింది కాంగ్రెస్ పెద్దలు, వారి బంధువులేనని అన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని ప్రజలకు మేలు చేయడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తుంటే వారిపై కేసులు పెడుతున్నారని శాపనార్థాలు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి యువతే తగిన గుణపాఠం చెబుతుంది. ప్రజలు, నిరుద్యోగ యువత ఈ అవమానాలను ఎప్పటికీ మర్చిపోరు'' అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రపంచంలోనే అతిపెద్ద మోసమని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అశోక్‌నగర్‌లో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు ఉద్యోగాల క్యాలెండర్‌ను పక్కనపెట్టి జేబులు నింపుకోవడంపైనే దృష్టి పెట్టారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు 70 వేల ఉద్యోగాలు నిజంగానే ఇచ్చి ఉంటే.. అందుకు సంబంధించిన నోటిఫికేషన్లతో సహా నిరూపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అలా నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొని రాహుల్ గాంధీకి జై కొడతానని ప్రకటించారు. ఈ సభ కాంగ్రెస్ చేసిన 'మహాద్రోహాన్ని' యువతకు గుర్తు చేసేందుకేనని అన్నారు.ఉద్యోగాలు అడిగిన యువతపై పోలీసులు దాడులు చేయడం దారుణమని కేటీఆర్ మండిపడ్డారు. యువత ఆకాంక్షలను అర్థం చేసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారంతో వ్యవహరిస్తోందని విమర్శించారు.కేసీఆర్ హయాంలో జారీ చేసిన నోటిఫికేషన్లకే ఇప్పుడు నియామక పత్రాలు ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రెడిట్ తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. ఒక మంత్రి ఒక మాట, మరో మంత్రి మరో మాట చెబుతూ ఉద్యోగాల విషయంలో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో భూములు, ఇసుక లూటీ జరుగుతోందని, ప్రజలు హామీల గురించి ప్రశ్నిస్తే వారిని అవమానిస్తున్నారని విమర్శించారు.

## బండి, ఈటెల మధ్య సయోధ్య

దీనికి సీనియర్ నేత, ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదిక అయ్యిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో అధికారంలోకి రావాలని టార్గెట్ ఫిక్స్ చేసుకున్న బీజేపీ ఆ దిశగానే వ్యూహాలను రచిస్తోంది. అందులో భాగంగా ముందు పార్టీని దారిలో పెట్టాలని చూస్తోంది. అందులో భాగంగానే రాష్ట్ర పార్టీ పరిస్థితిపై ఎప్పటికప్పుడు నివేదికలు అడుగుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాలు, బలహీనతలపై స్టడీ చేస్తోంది. ఈ రిపోర్టుల్లో నేతల మధ్య కోఆర్డినేషన్ లేదని తేలింది. అసలు ఒకరిద్దరు నేతల మధ్య సఖ్యత లేదని, తారాస్థాయిలో విభేదాలు ఉన్నట్టు వెల్లడైంది. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన రిపోర్టులను పరిశీలించిన అనంతరం ముందుగా పార్టీ నేతలను దారిలోకి తీసుకురావాలని చూస్తోంది. ముఖ్యంగా ఈటల రాజేంద్ర, బండి సంజయ్ మధ్య ఉన్న విభేదాలు పార్టీకి చాలా ఇబ్బందిగా మారుతున్నాయని తెలుసుకుంది. ముందు వారిద్దరితోనే పార్టీ ప్రక్షాళన మొదలుపెట్టాలని చూస్తోంది. దీని కోసం పార్టీ దూతగా అభయ్ పాటిల్‌ను ఢిల్లీ నుంచి పంపించారు. అభయ్‌పాటిల్ వచ్చీరాగానే సంజయ్, ఈటలతో భేటీ రిపారు. సీనియర్ నేత, ఎంపీ లక్ష్మణ్ నివాసంలో ఈ సీక్రెట్ సమావేశం జరిగింది. ఇద్దరి నేతలు వారి వారి సమస్యలను ఆయన ముందు ఉంచారు. పార్టీలో చేరినప్పటి నుంచి ఒకరంటే ఒకరికి పడటం లేదని తేలింది. ఒకరిపై ఒకరు సీరియస్ ఫిర్యాదులు చేసుకున్నారు. దీనిపై అధిష్ఠానంతో మాట్లాడతాని ప్రస్తుతానికి కోఆర్డినేషన్‌తో కార్యక్రమాల్లో పాల్గొనాలని ఇరువురి నేతలకు అభయ్ హైకమాండ్ మాటగా చెప్పినట్టు తెలుస్తోంది. ఈ సమావేశం జరిగిన తర్వాత ఎంపీ లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి రావడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై మాట్లాడామని అన్నారు.నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని వాటికి చెక్ చెప్పడానికే మీడియా ముందుకు వచ్చామని తెలిపారు. ఒక కుటుంబ పార్టీగా తాము మాట్లాడుకున్నామని అన్నారు. బీజేపీ అధికారంలోకి రావడానికే అంతా కలిసి కట్టుగా పని చేస్తామని తెలిపారు. తెలంగాణ మహిళా రిజర్వేషన్లు, సీట్ల సంఖ్య పెరుగుతుందని అన్నారు. తెలంగాణ జమిలీ ఎన్నికలే వస్తాయని లక్ష్మణ్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఈటల రాజేందర్, బండి సంజయ్ ఎంపీ లక్ష్మణ్ పక్కనే ఉన్నారు. అంతకంటే ముందు వారంతా ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి.


## అందెశ్రీకి పుష్పాంజలి




ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "కవి, గాయకుడు, ఉద్యమకారుడు.. నాకు ఆత్మబంధువుగా మారాడు. నా కుటుంబ సభ్యుడయ్యారు. మా కుటుంబంలో మేం ఏడుగురం అన్నదమ్ములం. నేను నాలుగో వాడిని. నాకు మా పెద్దన్ననే స్ఫూర్తి. తమ్ముడు ఒక స్థాయిలో ఉండాలని మా అన్న ఎన్నో కలలు గన్నడు. నేను ఎదుగుతున్న క్రమంలో నేను మా అన్నను కోల్పోయా. ఆ తర్వాత నాకు కనిపించిన పెద్దన్న అందెశ్రీ" అని చెప్పారు. ఈ సందర్భంగా అందెశ్రీతో జరిగిన పరిచయ ప్రస్థానం, సాన్నిహిత్యాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. తెలంగాణ గడ్డపైన ఆధిపత్యం ప్రదర్శించాలనుకున్నప్పుడు, ఈ తెలంగాణను ఆక్రమించుకుని దోచుకోవాలనుకుంటే ఏ తరమైనా అందెశ్రీ మళ్లీ పుడుతాడని హెచ్చరించారు. "అందెశ్రీ స్ఫూర్తి మన గుండెల్లో నిత్యం కొలువై ఉంటుంది. ఒక స్ఫూర్తి ప్రదాతగా అందెశ్రీ అందరి గుండెల్లో ఉంటారు. అందెశ్రీ స్ఫూర్తే ప్రజా ప్రభుత్వానికి శ్రీరామ రక్ష. అందెశ్రీ, గద్దర్ స్ఫూర్తితో ప్రభుత్వం ఉంటుంది" అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో రెక్కలు ముక్కలు చేసుకొని.. గొంతుని, జీవితాలను ఉద్యమానికి అంకితం చేసిన 9 మందిని గుర్తించి .. పార్టీని, జెండాను చూడకుండా.. సత్కరించి ప్రతి కుటుంబానికి రూ. కోటి అందజేశాం. ఇది నా సొమ్ము కాదు. ప్రజల సొమ్ము అని చెప్పారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ.. మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు.. వంటి ఎన్నో పాటలు.. అవి పాటలు కాదు. తూటాలై.. ప్రజా వ్యతిరేక పాలకుల గడీలను కుప్పకూల్చే మహా ఫిరంగులై పేలాయని ముఖ్యమంత్రి అందెశ్రీని స్మరిస్తూ పేర్కొన్నారు. పదాలపై పదాలు పేర్చి తెలంగాణ ప్రజల గుండెల్లో అందెశ్రీ రగిల్చిన ఉద్యమ స్ఫూర్తి, ఈ గడ్డపై పుట్టిన ప్రతి బిడ్డను ఉద్యమంవైపు నడిపించిన ఉద్యమకారుడని స్మరించుకున్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన అనంతరం 2024 జూన్ 2వ తేదీన జయ జయహే తెలంగాణ.. గీతాన్ని రాష్ట్ర గీతంగా జాతికి అంకితం చేసిన సందర్భంలో అందెశ్రీ భావోద్వేగానికి లోనైన సందర్భాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

# ఉద్యమకారులారా ఒక్క మాట..!?

**14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర పోరాటంలో ముందు వరుసలో మనమే సమిధలం... రాష్ట్రం సాధించిన తర్వాత మళ్లీ 14 ఏళ్లకు మళ్ళీ ఉద్యమకారులమైదామా..!? ఉద్యమకారులను గుర్తించేందుకు ఒక కమిటీ ఏర్పాటు చేయాలా..? ఉద్యమ ద్రోహులే రాజ్యాధికారాన్ని చేజిక్కించుకుని కొలుకుతుంటే... ఉద్యమకారులంటూ మళ్లీ గ్రూపు రాజకీయాల..!? ఉద్యమకారులారా కాస్త ఆలోచించండి మనసుపెట్టి చదవండి..!**




జయభేరి, హైదరాబాద్ :

మలిదశ తెలంగాణ ఉద్యమంలో అమరవీరుల ది ప్రధమ పాత్ర అయితే ముందు వరుసలో రాష్ట్రం కోసం తెగబడి కలబడింది ఉద్యమ కారులే... వాళ్లు వీళ్లు అని చెప్పలేనంతగా కుల మతాలకు అతీతంగా.. రాష్ట్రం కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నాం అది 14 ఏళ్ల పోరాటం... 14 ఏళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ ఉద్యమకారులం? మమ్మల్ని గుర్తించండి..? అంటూ మళ్లీ తెలంగాణ ఉద్యమకారులు అనేక మీటింగులు ఏర్పాటు చేసుకుంటున్నారు! మంచిదే ప్రశ్నించడం ఈ నేలకు పెట్టింది పేరు.. ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమంలో ఎవరు చేయమంటే తెలంగాణ ఉద్యమాన్ని చేశారు? తెలంగాణ రాష్ట్రం కొరకు ఎవరు చెబితే గాని ఉద్యమకారులమయ్యామా? లేదు కదా! స్వరాష్ట్రం కోసం ఎంతోమంది ముందుకు వచ్చి జై తెలంగాణ అనే నినాదం నరనరాన రక్తపుటేరులై ప్రవహించి గొంతెత్తి గర్జిస్తే ఎంతోమంది ప్రాణాలు బలి అర్పణ చేస్తే కానీ తెలంగాణ రాష్ట్రం సాధ్యపడలేదు. అలాంటి తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ తెలంగాణ ఉద్యమకారులను మాకు న్యాయం చేయండి అంటూ బిచ్చం ఎత్తుకునే పరిస్థితి ఎందుకు వచ్చింది?

తెలంగాణ ఉద్యమకారులంటే బిచ్చగాళ్ళు అయిపోయారా? ఉద్యమానికి ముందు ఉద్యమం తర్వాత అని ఒక్కసారి నెమరు వేసుకుంటే!? స్వార్థం నాటిన నలిగిపోయిన ఉద్యమ జీవితాలు ఎన్నో? కుల రాజకీయాల మధ్య నేడు తెలంగాణ మత రాజకీయాల మధ్య రాష్ట్రం నలిగిపోతుంటే రాష్ట్ర సంక్షేమాన్ని రాష్ట్ర భవిష్యత్తును ఈ నేల మీద పుట్టిన తెలంగాణ బిడ్డల భవిష్యత్తును పక్కనపెట్టి ఉద్యమకారులం మేము ఆగమైపోయినవ్ అని చెప్పుకుంటూ అడక్కు తినే బతుకులు ఎందుకు? ఉద్యమ ద్రోహులే రాష్ట్రాన్ని పరిపాలిస్తూ రాష్ట్ర సంపాదన పూర్తిగా దోచుకుని అందలం ఎక్కుతుంటే.. చూస్తూ కూర్చుండిపోయే ఉద్యమకారులు మళ్లీ గొంతు లేపుతున్నారా? రాష్ట్రం సాధించిన తొలి నాళ్లలోనే కేసీఆర్ ఉద్యమం ఇంకెక్కడిద అయ్యా వాడొకడు వీడొకడు మళ్ళీ కట్టకట్టుకొని వచ్చారా అంటూ చీదరించుకొని తరిమి కొట్టింది గుర్తులేదా? తగదునమ్మ అంటూ మళ్లీ రాష్ట్రంలో మళ్లీ తెలంగాణ ఉద్యమకారులమంటూ ఎగేసుకొస్తుంటే వాళ్లకు ఈ ప్రభుత్వం ఒక కమిటీని వేసింది ఆ కమిటీలో పెద్దలు ఎవరు? ప్రొఫెసర్ కోదండరాం సార్ కేశవరావు రాములు నాయక్ గారు వీళ్లు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికున్న సమస్యలను విని పరిష్కారం శాశ్వతంగా చూపిస్తారని నమ్మకం ఉద్యమకారులకు ఉందా? ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించాం కానీ రాష్ట్రం సాధిస్తే ఆ ప్రతిఫలాలు మాకే కావాలని కోరుకునే వాడు నిజమైన తెలంగాణ ఉద్యమకారుడు ఎలా అవుతాడు?

స్వార్థ రాజకీయాల మధ్య కులమత రాజకీయాల కుంపటిలో ఈ రాష్ట్రం నలిగిపోతుంటే ఒకవైపు విద్యార్థులు పరీక్షల లీకేజీలు ఇంకోవైపు తెలంగాణ రైతాంగం వర్షాభావ ప్రభావాలు లేకపోవడంతో హారో రామచంద్ర అని బతుకు బ్రతుకుతుంటే సమస్యలన్నీ పక్కనపెట్టి ఉద్యమకారులకు ఇప్పుడేదో డొక్కలు ఎండిపోయినట్టు ఉద్యమకారులకు ఇప్పుడు ఏదో ఆపదలు వచ్చినట్టు ఏంటి డ్రామా? ఏంది రాజకీయం? ఉద్యమకారులకు ఐడెంటిటీ కార్డు కావాలా?

తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఉద్యమించిన వాళ్లకి ఆయా సంఘాలు తెలంగాణ ఉద్యమకారుల సంఘాలుగా ఏర్పడి అనేక కార్యక్రమాలను రూపొందిస్తూ వస్తున్నారు.. మంచిదే ఈ ఉద్యమకారుల అంతా పోగేసుకొని వస్తున్న నాయకులు సాధించేది ఏంటి? ఉద్యమకారుల నుంచి మళ్లీ పోగేసుకొని మందవలెను చూసుకొని అధికారం దక్కించుకునేందుక? ఉద్యమాన్ని నడిపించిన నాయకులే ఆగమైపోయి ప్రాణాలను త్యజించి ఈ లోకం విడిచి వెళ్ళిపోయిరి.. ఉద్యమ ద్రోహులే 14 ఏళ్ల నుంచి రాష్ట్రాన్ని పరిపాలిస్తుంటే కళ్ళుండి చెవులు ఉండి నోరు ఉండి మాట్లాడలేని ఉద్యమకారులు బిచ్చపు వేషవేసుకొని కొన్ని సంఘాలను మూటగట్టుకొని మేం ఉద్యమకారులు అంటూ సభను ఏర్పాటు చేస్తే ఆ సభలో జరిగింది ఏంటి? రాజకీయ పార్టీలకు ఉద్యమకారులను బందీలుగా చేసి ఏ పార్టీ అధికారం ఉంటే ఆ పార్టీ నాయకులను ఎరగా ఎంచుకొని వారు నిర్ణయించిన వారికి ఉద్యమకారుల గుర్తింపులు వాటి ప్రతిఫలాల? ఎక్కడిది సాంప్రదాయం? ఎక్కడిది సంస్కృతి? ఎవడు నేర్పిన బుద్ధి? మొన్నటికి మొన్న తెలంగాణ ఉద్యమకారుల సభను ఏర్పాటు చేసిన కమిటీ ఒక ఉద్యమకారుడు లేవనెత్తిన ప్రశ్నను దాటేస్తూ అతన్ని బయటికి పంపించిన నాయకులు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించే పెద్దలు!? ఉద్యమకారులను ఎవడు గుర్తిస్తే గాని ఎవడో బిచ్చమేస్తే గాని తెలంగాణ ఉద్యమకారులు కారా? తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమాన్ని ముందుకు నడిపించి రాష్ట్రాన్ని సాధించే వరకే తమ జీవితాలను త్యాగం చేశారు! 14 సంవత్సరాలు అధికారంలో స్వతంత్ర దేశంగా బతుకుతున్న రాష్ట్రంలో మళ్లీ తెలంగాణ ఉద్యమకారులం మాకు రావాల్సిన మాట మాకు ఇవ్వండి అంటూ గొంతు లేపుతున్న ఉద్యమకారుల వెనక ఉన్న రాజకీయ కుట్ర శక్తులు ఎవరు? రాష్ట్రంలో సమస్యలు లేవా? విద్యార్థులు రైతులు సంక్షేమం అభివృద్ధి ఇవేమీ పట్టవా? తెలంగాణ ఉద్యమకారులకు ఇవేవీ సంబంధం లేదా? ఉద్యమకారులకు రావాల్సిన వాటా ఉద్యమ ద్రోహులే తిన్నప్పుడు వీళ్ళ గొంతులు ఏమైపోయాయి? రాష్ట్రం సాధించిన 14 ఏళ్ల తర్వాత ఎవడో గుర్తిస్తే గాని తెలంగాణ ఉద్యమకారులం కామా? కలంపట్టి ఎన్నో పాటలు రాసి గొంతెత్తి పాట పాడితే కనిపించని ఆ నేతలు ఇవాళ అధికారం దక్కించుకున్న తర్వాత ఒక కమిటీ వేసి ఉద్యమకారులను పిలిపించి మీకేం కావాలో కోరుకో అని చెప్పి పార్టీలకు పార్టీ జెండాలకు దాసోహం అయిపోతారా? ఉద్యమకారులను అడిగి తెలుసుకుని ఆ ప్రశ్నలను ప్రభుత్వం పైసందించి తమ స్వార్థాన్ని నింపుకునే నేతలున్న కాలంలో ఉద్యమకారులారా నేతల మాటలను ఎలా నమ్ముతారు? రాజకీయ నాయకులు గా మారిపోయిన ఉద్యమ నాయకులు నేతల అడుగులకు మడుగులు ఒత్తుతారే తప్ప ఉద్యమానికి ఊపిరి పోసి గొంతెత్తి గర్జించి కలంపట్టి వేలపాటలు రాసిన కళాకారులు కవులు ఉద్యమకారులు బిచ్చగాళ్లుగా మారిపోవాలా? ఇదేనా రాష్ట్రం సాధించుకున్న సంతోషం?

తెలంగాణ ఉద్యమం రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత చల్లబడిపోయింది. రాష్ట్రం కోసం ప్రతి ఒక్క కుటుంబం నుంచి ఉద్యమకారుడు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించారు.. అది రాష్ట్రం సాధించిన సందర్భంలో స్వతంత్ర రాష్ట్రాన్ని చూసి కడుపునిండా ఊపిరి పీల్చుకుని ఆనాటితో ఉద్యమాన్ని వదిలేశారు.. మళ్లీ ఇప్పుడు కొందరు స్వార్థ రాజకీయ లబ్ధి కోసం ఆర్థికంగా బలపడడం కోసం రాజకీయంగా ఒక పట్టును సాధించడం కోసం తెలంగాణ ఉద్యమకారులు అంటూ లేవనెత్తుతూ వస్తున్నవార్లు తెలంగాణ రాష్ట్ర భౌగోళిక ముఖ చిత్రాన్ని తెలంగాణ రాష్ట్ర చరిత్రని ఉద్యమ తీరుతెన్నులని వర్ణించమంటే ఒక్కడన్న మైకు పట్టుకుని మాట్లాడగలుగుతాడా...? దేశ స్వాతంత్ర సంగ్రామంలో ఎందరో పేర్లు బయటికి రాని స్వాతంత్ర సమరయోధులు వాళ్ళ త్యాగం వృధా కాలేదా? ఇది అంతే తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరెందరో ఉద్యమాన్ని చేసి ఉన్నవి అన్ని పోగొట్టుకొని రాష్ట్రం కోసం తమ జీవితాన్ని ధారపోయలేదా? వారందరికీ తెలంగాణ రాష్ట్రంలో గౌరవం దక్కిందా? రాష్ట్రం సాధించుకున్నామని చెప్పి టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదిహేను తమ స్వార్థ రాజకీయ లాభం కోసం పనిచేసింది... టిఆర్ఎస్ స్వార్థపూరితంగా పనిచేస్తుంది తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ అంటూ ప్రజా పాలనలో పూర్తిగా బూదోపిడి సెటిల్మెంట్లు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికారాన్ని పెత్తనాన్ని చలాయిస్తూ ఉద్యమకారులకు బిచ్చం వేస్తారా..? తెలంగాణ ఉద్యమకారులు అంటే అంత చిన్న చూపా? రాష్ట్రాన్ని దక్కించుకోవడం మా సంకల్పం అంటూ ఉక్కు పిడికిలితో రాష్ట్రాన్ని సాధించుకున్నాం.. అదే స్ఫూర్తితో కష్టం చేసుకుని బతుకుతామే గాని ఎవడో ఇచ్చిన బిచ్చాన్ని ఎత్తుకొని అనుభవించే అంత నీచ నికృష్ట దౌర్భాగ్య స్థితికి ఏ తెలంగాణ ఉద్యమకారుడు ఉన్నాడా..? ఉద్యమకారున్ని గుర్తించేంత మొనగాళ్లు నేటి పెద్దల వాళ్లు గద్దల? ఉద్యమ ద్రోహులుగా చరిత్రహీనులుగా మిగిలిపోయిన వారే రాష్ట్రాన్ని దోచుకొని ఆర్థికంగా బలపడి స్థిరపడి ఉద్యమకారులకు జాలి చూపిస్తూ ఆదికార ప్రభుత్వం వేసే బిచ్చానికి ఏ ఉద్యమకారుడు ఆశపడడు... కొందరి నేతల స్వార్థ రాజకీయ లబ్ధి కోసమే మళ్లీ తెలంగాణ ఉద్యమకారుల సంఘాలు పుట్టుకొస్తున్నాయి?

14 సంవత్సరాలు అహర్నిశల పోరాటం చేస్తే గాని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం చెందింది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న 14 సంవత్సరాల తర్వాత మళ్లీ తెలంగాణ ఉద్యమకారులం మమ్మల్ని గుర్తించండి అంటూ బిచ్చం ఎత్తుకునే పరిస్థితి తెలంగాణ ఉద్యమకారులకు వచ్చిందంటే తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న రాజకీయ రాబందుల స్వార్థ లాభమే కదా... చి చి ఉద్యమకారులు నడిరోడ్డు మీదకు వచ్చి సంఘాలు పెట్టుకొని మేము ఉద్యమకారులు అంటూ నిరూపించుకోవాల్సిన దుస్థితికి దిగజారిపోయామా? నికార్సైన తెలంగాణ ఉద్యమకారుడా.. ఒకసారి ఆలోచించు ఏ సంఘంలో నువ్వు ఉన్నావు ఏ ఉద్యమకారుల గుంపులో నువ్వు బలి పశువుగా మారుతున్నావు.. ఆలోచించు... తెలంగాణ ఉద్యమకారుడు నువ్వు అని ఎవడో గుర్తించాలా? వాళ్లు గుర్తిస్తే కానీ నువ్వు తెలంగాణ ఉద్యమకారుడు కావా? ఉద్యమకారుడుగా రాష్ట్రాన్ని సాధించు కున్నాం... స్వతంత్ర రాష్ట్ర ప్రతిఫలాలు మన భవిష్యత్ తరానికి అందాలే కానీ మాకు కావాలి అంటూ స్వార్థ రాజకీయాల కుట్రలో బలి పశువుగా మారకు... ఉద్యమం ఏనాడో అటకెక్కింది... రాష్ట్రం ఏనాడో దారి తప్పింది... ప్రతి ఉద్యమకారుడు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నాయకుడై నిలబడి పోటీ చేయండి... అంతేకానీ ఉద్యమకారులు అంటూ లీడర్లుగా ఎదుగుతున్న నేతలకు అడుగులు మడుగులొత్తే నాయకుల ఉచ్చులో పడకండి... రంగు జెండాలకు అంటగట్టే ఉద్యమకారుల గుంపులో మీరు తిరగకండి. ప్రతి తెలంగాణ ఉద్యమ వాది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని సంక్షేమాన్ని కోరుకోవాలి... మన భవిష్యత్ తరానికి బంగారు బాట వేసేందుకు ప్రశ్నిస్తూ అవినీతిని ఎదిరిస్తూ తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కాపాడే ప్రయత్నం చేయాలి.. అంతేకానీ స్వార్థ రాజకీయ శక్తుల చెరలో బందీలుగా మారకండి తెలంగాణ ఉద్యమకారులుగా మళ్లీ గ్రూపు రాజకీయాల్లో సమిధలుగా మిగలకండి..

## రౌడీయిజం చేస్తే తాట తీస్తాం

**శాంతిభద్రతల పరిరక్షణపై రాజీలేని పోరాటం**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని కీలక నియోజకవర్గమైన గుడివాడ వేదికగా విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రౌడీయిజం, ఫ్యాక్షనిజం చేస్తే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని సీఎం కరాఖండిగా హెచ్చరించారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనను గొడ్డలి పార్టీ రాజకీయంగా అభివర్ణించిన చంద్రబాబు, కొందరు నేతలు క్రిమినల్స్‌గా మారి ప్రజల జీవితాలతో ఆడుకున్నారని, మాజీ మంత్రి కొడుకు చేసిన కారు ప్రమాదంలో ఒక ప్రాణం పోయినా అప్పటి ప్రభుత్వం స్పందించిన తీరే అందుకు నిదర్శనమని ధ్వజమెత్తారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇలాంటి దారుణమైన దోపిడీ, అరాచక రాజకీయాలను ఎప్పుడూ చూడలేదన్నారు. గత ఎన్నికల్లో కొంత మంది నేతల నోర్లను ఫినాయిల్ వేసి క్లీన్ చేశారని చంద్రబాబు కొడాలినానిని ఉద్దేశించి పరోక్షంగా కీలక వ్యాఖ్యలు చేశారు. మొన్న ఎన్నికల్లో చాలా వరకు చెత్తను ప్రజలే క్లీన్ చేశారు. ఆ నోర్లు ఏం నోరులో నాకు అర్థం కాలేదు. ఆ నోర్లన్నీ ఫినాయిల్‌తో శుభ్రం చేశారు. ఇంకా అక్కడక్కడ చెత్త వాసనలు ఉన్నాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబంపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. అడిగితే ఇది మా స్వేచ్ఛ అంటున్నారు అని మండిపడ్డారు.పట్టణ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర వికాసమే లక్ష్యంగా గుడివాడ సభలో సీఎం చంద్రబాబు పలు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా అమృత్ 2.0 AIUDF అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించడంతో పాటు, పారిశుధ్య నిర్వహణలో అద్భుత ప్రతిభ కనబరిచిన స్వర్ణ పంచాయతీ ఉద్యోగులకు, కార్మికులకు స్వచ్ఛ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కాలుష్యం మానవ ఆరోగ్యంపై చూపుతున్న ముప్పును ప్రస్తావిస్తూ, రాబోయే అక్టోబర్ 2వ తేదీ నాటికి ఆంధ్రప్రదేశ్‌ను చెత్త లేని రాష్ట్రం గా మార్చడమే తమ ప్రభుత్వ సంకల్పమని ప్రకటించారు. ప్రతి కుటుంబం ఇంట్లోనే తడి, పొడి చెత్తను వేరు చేస్తూ, తడి చెత్తను కంపోస్ట్‌గా మార్చుకునే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేసే ప్రతిష్టాత్మక తల్లికి వందనం పథకం సొమ్మును ఈ నెలలోనే విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కేవలం సాధారణ వర్గాలకే కాకుండా, సమాజ సేవలో నిరంతరం శ్రమిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు, స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగస్వాములైన కార్మికుల కుటుంబాలకు కూడా ఈ 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేస్తామని ప్రకటించి మహిళా లోకానికి పెద్ద భరోసానిచ్చారు. సంక్షేమం, సంస్కరణలు సమాంతరంగా నడుస్తాయనేందుకు తమ ప్రభుత్వమే నిదర్శనమన్నారువ్యవసాయ, నీటిపారుదల రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తుచేశారు. గతంలో పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తుంటే అనేకమంది అడ్డుపడ్డారని, కానీ తాము పట్టుబట్టి 12 నెలల్లోనే దానిని పూర్తి చేసి కృష్ణా డెల్టాను కరువవకుండా కాపాడామని చెప్పారు. పట్టిసీమ ద్వారా ఇప్పటివరకు 450 టీఎంసీల గోదావరి నీటిని కృష్ణా బేసిన్‌కు తరలించిన రికార్డు తమదేనన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం సర్వనాశనం చేసిందని మండిపడ్డ భౌగోళిక వ్యూహకర్త చంద్రబాబు, ఇప్పుడు పనులను మళ్లీ వేగవంతం చేశామని, 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టును వంద శాతం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తానని సవాల్ విసిరారు. రాష్ట్రంలోని నదులన్నింటినీ అనుసంధానం చేయడమే తమ అంతిమ లక్ష్యమన్నారు. ప్రస్తుతం గ్లోబల్ క్లైమేట్ చేంజ్, ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు లేక పంటలు ఎండిపోయే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేసిన సీఎం, ఇటువంటి విపత్కర పరిస్థితులను తట్టుకోవడానికే తాము ముందుచూపుతో పర్యావరణ హిత ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో తీవ్ర సంక్షోభంలో ఉన్న ఆక్వా రంగానికి పూర్తి సబ్సిడీలు, మద్దతు ఇచ్చి అండగా ఉంటామని, అలాగే పొగాకు పండించే రైతుల కష్టాలను కూడా తీరుస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## టీహబ్ బేబీ 'స్కైరూట్' చరిత్ర సృష్టించింది : కేటీఆర్

ఈ చరిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించిన స్కైరూట్ టీమ్‌కు సభకు హాజరైన నిరుద్యోగ యువత, విద్యార్థులంతా చప్పట్లతో ఘనంగా అభినందనలు తెలపాలని అన్నారు.మరోవైపు, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో సహకారంతో ప్రైవేట్ రంగానికి చెందిన తొలి దేశీయ రాకెట్ ప్రయోగం సక్సెస్ కావడంతో... అటు ఇస్రో సైంటిస్టులతో పాటు ఇటు స్కైరూట్ కంట్రోల్ సెంటర్‌లోనూ పండుగ వాతావరణం నెలకొంది.

**మోదీ దార్శనికతకు, భారతీయ ప్రతిభకు ప్రతీక: విక్రమ్-1 రాకెట్ విజయంపై పవన్ కల్యాణ్**

భారత అంతరిక్ష పరిశోధన రంగంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ.. దేశంలోనే తొలిసారిగా ఒక ప్రైవేట్ ఏరోస్పేస్ సంస్థ 'స్కైరూట్' రూపొందించిన 'విక్రమ్ 1' రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి 'మిషన్ ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ చరిత్రాత్మక ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన శాస్త్రవేత్తలకు, స్టార్టప్ బృందానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.అంతరిక్ష సాంకేతికత, సరికొత్త ఆవిష్కరణల్లో ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని అగ్రగామిగా నిలపడానికి ఈ ప్రయోగం ఒక చక్కటి నిదర్శనమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఈ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టమైన దార్శనికతకు, ఆయన అందిస్తున్న ప్రోత్సాహానికి దక్కిన ప్రతిఫలమని అభిప్రాయపడ్డారు.స్పేస్ రీసెర్చ్ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానించడం ద్వారా దేశంలో సరికొత్త స్టార్టప్‌ల అభివృద్ధికి, యువతలో వ్యవస్థాపక స్ఫూర్తిని రగిలించడానికి కొత్త అవకాశాలు వచ్చాయన్నారు. పట్టుదల, వినూత్న ఆలోచనలు ఉంటే ప్రైవేట్ రంగంలోనూ అద్భుతాలు సృష్టించవచ్చని ఈ ప్రయోగం నిరూపించిందని, ఇది ప్రతి యువ భారతీయుడికి ఒక బలమైన సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.ఈ ప్రయోగాన్ని విజయవంతం చేయడంలో ప్రైవేట్ రంగానికి వెన్నుదన్నుగా నిలిచిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) పాత్రను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. శాస్త్రీయ నైపుణ్యాన్ని అందిస్తూ యువతను ప్రోత్సహించడంలో ఇస్రో ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. ఈ అద్భుత రాకెట్‌ను తయారు చేసిన 'స్కైరూట్ ఏరోస్పేస్' బృందంతో పాటు ఇస్రో, ఇన్‌స్పేస్ సంస్థల శాస్త్రవేత్తలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయగాథ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలిచి, అంతరిక్ష రంగంలో భారతదేశాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పాడి పరిశ్రమలకు చేయూతనివ్వాలి

- **తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం శిక్షణా తరగతులలో పశ్య పద్మ**

**జయభేరి, యాదగిరిగుట్ట, జులై 18 :**

కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులతో చీకటి ఒప్పందాల వల్ల వ్యవసాయానికి, పాడిపరిశ్రమ,రైతులకు ముప్పు కలిగి ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. శనివారం యాదగిరిగుట్ట కేంద్రంగా మున్నూరు కాపు సంఘంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి రైతు సంఘం ముఖ్య నాయకులకు మూడు రోజులు (18,19,20) శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జెండాను సంఘం నాయకులు ఆవిష్కరించగా అనంతరం జరిగిన శిక్షణా శిబిరంలో వ్యవసాయానికి సంబంధించిన పలువురు నిపుణులు,మేధావులు మాట్లాడుతూ ప్రస్తుతం భారత దేశంలో జరుగుతున్న వ్యవసాయ రంగం చీకటి ఒప్పందాలతో పెట్టుబడిదారులకు కేంద్ర ప్రభుత్వం కొమ్ముకాస్తూ రైతాంగాన్ని తీవ్ర ప్రమాదంలోకి లాగుతుందన్నారు. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో చేసుకున్న ఒప్పందంతో వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఇతర దేశాలలో వ్యవసాయ రంగంలో పెట్టుబడులు తక్కువగా ఉన్నప్పటికీ సంక్షేమం కోసం 39 శాతాన్ని రాయితీ అందిస్తుంటే మన దేశంలో పెట్టుబడులు ఎక్కువగా ఉండి 7 శాతం మాత్రమే సబ్సిడీని అందిస్తుందని,దీని వల్ల వ్యవసాయం ప్రమాదంలో పడడమే కాకుండా,రైతుకు తవ్ర నష్టం కలుగుతుందన్నారు. పాడిపరిశ్రమకు భారత దేశంలో చేయూతనివ్వకపోవడం వల్ల రైతులు పాడి రైతులు నష్టపోతున్నారని అన్నారు. అమెరికా లాంటి దేశాలలో పాల ఉత్పత్తులను అధికంగా తయారు చేసి మన దేశంలో అమ్మడం వల్ల మన పాడిపరిశ్రమకు నష్టం కలుగుతుందని తెలిపారు. రాబోయే కాలంలో వ్యవసాయ రంగానికి,రైతుకు ముప్పు కలిగి ఉన్నందున ఈ పెనుప్రమాదం నుంచి దేశ రైతాంగాన్ని కాపాడడం కోసం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హేమంత రావు,ఉపాధ్యక్షులు, కొప్పూజు సూర్యనారాయణ, దొండపాటి రమేష్, కొల్లూరి రాజయ్య, మెడికంటి వెంకట రెడ్డి, ప్రభు లింగం, దొడ్డ వెంకటయ్య,నెట్టెం నారాయణ, కార్యదర్శులు కందపర్తి గోవిందరావు, వెంకటయ్య, దేవబత్తుని సంధ్య, బి.జి.నరేంద్ర ప్రసాద్, గీత కార్మిక సంఘం నాయకులు గోదా శ్రీరాములు, రైతు సంఘం మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# నీటి వనరుల సంరక్షణ అందరి బాధ్యత

- **యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ యాదవ్**

**జయభేరి, యాదగిరిగుట్ట, జులై 18:**

ప్రతి ఇంటిలో తప్పనిసరిగా రైన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని....దీనితో నీటి కొరత నివారణతో పాటు భావితరాలకు నీటి వనరులను సంరక్షించి అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని తహసీల్దార్ ఆఫీస్ దగ్గర జల శక్తి అభి యాన్ క్యాచ్ ది రెయిన్ ప్రచారంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. నీటిని అమూల్యమైన సంపదగా భావించాలని వాటిని పొదుపుగా వాడుకోవాలని వర్షపు నీటి సంరక్షణ రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్ర మంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ సురేందర్, కార్యాలయ సిబ్బంది, యాదగిరిగుట్ట పిఎసిఎస్ డైరెక్టర్ నువ్వుల రమేష్, ఎమ్మార్పీఎస్ నేత మంద శంకర్ మాదిగ, లక్ష్మీనారాయణ,జ్యోతి, సింహాద్రితో పాటు స్థానికులు పాల్గొన్నారు.



# బాలాంజనేయ స్వామి అభిషేకాలు

- **రాంనగర్ లో పూజారి రాజమూరి హనుమేష్ చారి ఆధ్వర్యంలో అభిషేకాలు**

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ సమీపంలో ఉన్న రాంనగర్ లో కొలువు దీరిన బాలాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వస్తి శ్రీ పరాభవ నామ సంవత్సర దక్షిణ నాయనం గ్రీష్మ రుతువు ఆషాడ శుద్ధ చవితి దినోత్సవం సందర్భంగా స్వామివారికి ఈ పూజలు నిర్వహించారు. దేవాలయం పూజారి రాజమూరి హనుమేష్ చారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూల విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. విశేష దినోత్సవం సందర్భంగా స్వామివారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని తరించారు.

# నీటి సంరక్షణ ప్రజల భాగస్వామ్యం



**జయభేరి, దేవరకొండ :**

పురపాలక సంఘం పరిధిలో తాగునీటిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వినియోగించి, నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పురపాలక సంఘం విజ్ఞప్తి చేస్తోంది. ప్రస్తుతం నీటి వనరులను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. అవసరమైన మేరకే నీటిని వినియోగించడం, కుళాయిలను అనవసరంగా తెరిచి ఉంచకపోవడం, ఇంటి పైపులు, ట్యాపులలో లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించడం, వర్షపు నీటి సంరక్షణ (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్)ను ప్రోత్సహించడం వంటి చర్యల ద్వారా నీటిని ఆదా చేయవచ్చు. తాగునీటిని వాహనాలు కడగడానికి, రోడ్లపై చల్లడానికి లేదా ఇతర అవసరం లేని పనులకు ఉపయోగించకుండా ప్రజలు సహకరించాలి. నీటి వృథాను అరికట్టడం ద్వారా భావితరాలకు నీటి వనరులను పరిరక్షించగలము. ప్రతి నీటి బొట్టు అమూల్యమైనది – నీటిని ఆదా చేయండి, భవిష్యత్తును కాపాడండి. నీటి సంరక్షణ కార్యక్రమంలో దేవరకొండ పట్టణ ప్రజలందరూ బాధ్యతగా పాల్గొని పురపాలక సంఘానికి సహకరించాలని కమిషనర్ తెలియజేయడం జరిగినది.

# రేషన్ షాపుల ద్వారా.. నిత్యవసర సరుకులను అందజేయాలి

- **సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్ డిమాండ్**
- **ప్రగతిశీల మహిళా సంఘం సర్వసభ్య సమావేశం**

**జయభేరి, దేవరకద్ర :**



రాష్ట్రంలో కరువు పరిస్థితి నెలకొన్నందున రేషన్ షాపుల ద్వారా 9 నిత్యవసర సరుకులను ప్రజలకు సరఫరా చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్ డిమాండ్ చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి వెంకటగిరి మేఘమాల అధ్యక్షత వహించగా టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి నారాయణమ్మ ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకుడు సాంబశివుడు, కొండారెడ్డిలతో కలిసి ఆ సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో ,రాష్ట్రంలో ప్రభుత్వాల పాలన మహిళలపై అనేక దాడులు, అత్యాచారాలు, ఆర్థికంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి 80 ఏళ్ల స్వాతంత్రంలో మనం సాధించిన ప్రజాస్వామ్యం అంటే ఇదా అని వారు ప్రశ్నించారు. రోజు రోజుకు అభద్రతాభావంతో స్వేచ్ఛ స్వతంత్రం లేకుండా జీవిస్తున్న పరిస్థితిలు నెలకొన్నా యన్నారు. ప్రజల ఆర్థిక పరిస్థితి రోజు రోజుకు క్షీణిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. విద్యార్థులకు కనీసం సానుభూతి కూడా చూపకుండా కఠినమైన దౌర్జన నిర్ణయాలతో ఈరోజు పరిపాలన కొనసాగు తుందన్నారు. స్త్రీలకు సమాన హక్కులు, మహిళా బిల్లులపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. ఇటువంటి వాళ్ళు దేశభక్తి పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలు కరువు కాటకాలతో పనులు దొరకక కనీసం అవసరాలు తీరని స్థితిలో ఉంటే... కనీసం రేషన్ షాప్ ల ద్వారానైనా 9 రకాల సరుకులను సరఫరా చేయాలని ఆయన కోరారు.కోయిల్ సాగర్... పేరూరు లిఫ్ట్ ల ద్వారా సాగునీటిని రైతులకు అందించే చర్యలు చేపట్టాలని, ఇండియా అమెరికా మధ్య జరిగిన జోప్పందాలు రద్దు చేయాలని...సంపూర్ణ మద్య నిషేధం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నూతన కమిటీని ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. పి ఓ డబ్ల్యు మండల అధ్యక్షులుగా శారద, కార్యదర్శిగా నాగేంద్రమ్మ, సహకార దర్శిక అనిత, ఉపాధ్యక్షులుగా మేఘమాల, కోశాధికారి చంద్రకళ తో పాటు 13 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సాంబశివుడు తెలిపారు.



# వైభవంగా తిరుచ్చి సేవ

- **సాంప్రదాయ రీతిలో చైర్మన్ అళ హరి మధుసూదన్ కుమార్ ఆధ్వర్యంలో పూజలు**
- **అలంకరణలో భక్తకోటికి దర్శనం ఇచ్చిన స్వామివారు**

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చి సేవ పవిత్ర పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ప్రతి శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శోభాయమానంగా అలంకరించిన తిరుచ్చి వాహనంపై స్వామివారిని దేవస్థానం పురవీధుల గుండా ఊరేగించారు. పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వైద్యాలు, కాగడాల వెలుతురు, భక్తుల హరినా మశ్చరణల మధ్య స్వామి వారి సేవ ముందుకు కదిలింది. ఈ సందర్భంగా దేవాలయంలోని రథ ఆధ్వర్యంలో అళహరి రామకృష్ణ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని తిరిగి మళ్ళీ తిరుచ్చి వాహనంపై గర్భగుడిలోకి ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చి వాహనంపై అలంకరణలో ఊరేగుతూ భక్తకోటికి దర్శనం ఇచ్చారు. ఈ దృశ్యాన్ని చూసి భక్తులు తన్మయం చెందారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ ,ఈఓ శ్రీనివాస రాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య పర్యవేక్షకుడు నిత్యానంద చారి, దేవస్థానం పురహితులు, సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కట్ట పోచమ్మ దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తా

- **ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ నగరం లోని కట్ట పోచమ్మ దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గణేష్ నగర్ లో కొలువైన కట్ట పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో TUFIDC రూ.25 లక్షల నిధులతో నిర్మించనున్న మల్టీ పర్పస్ షెడ్ నిర్మాణపు పనులకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. అంతకుముందు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేవాలయ ప్రాంగణంలో అహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని మనసు కూడా చాలా ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. కాలనీ ప్రజలు నిత్యం ఇక్కడ వచ్చి అమ్మ వారి సన్నిధిలో సమయం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్లు వెన్నెల రఘు, అనుప ఆంజనేయులు, ఎంపి ప్రవీణ్ కుమార్, నాయకులు అక్బర్, శ్రవణ్ కుమార్,బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

# సీతా దయాకర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**జయభేరి, దేవరకద్ర :**

ప్రమాదవశాత్తు గాయపడి హైదరాబాద్ లోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే, మహబూబ్ నగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి ని శనివారం దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పరామర్శించారు. ఇటీవల సీతా దయాకర్ రెడ్డి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ఏఐజి ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఆమె కుటుంబ సభ్యులను అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీతా దయాకర్ రెడ్డి కి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. ఎమ్మెల్యే జిఎంఆర్ వెంట దేవరకద్ర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ యుగేంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న తో రఘువీర వర్మ భేటీ

- **నియోజకవర్గంలో పార్టీ ప్రణాళికకు కసరత్తు ప్రారంభం**
- **7 మండలాలలో త్వరలో కమిటీలు, అన్ని వర్గాల వారికి స్థానం**



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి అమృత, బీసీ వర్గ జిల్లా నాయకుడు రఘువీర వర్మ ఇటీవల తీన్మార్ మల్లన్నతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గం లో కార్యాచరణకు ఆయన సిద్ధమవుతున్నారు. ఈ విషయంలో తనకు సంపూర్ణ సహకారం అందించడం అందిస్తానని తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చినట్లు రఘువీర వర్మ తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పార్టీ కమిటీలకు త్వరలో ఆయన శ్రీకారం చుట్టానున్నారు. అన్ని వర్గాల వారికి ఇందులో స్థానం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.



## బండ తిమ్మాపూర్ లో ఆల్మండ్ హౌస్ స్వీట్స్ కేంద్రం అద్భుతం

- తయారీ కేంద్రాన్ని సందర్శించిన 350 మంది పరిశ్రమ ప్రతినిధులు
- ఆధునిక సాంకేతికతతో మేళవించి నాణ్యమైన ఉత్పత్తులను అందించడమే సంస్థ లక్ష్యం
- ఆల్మండ్ హౌస్ సీఈఓ చైతన్య ముప్పాల

**జయభేరి, సిద్దిపేట, గజ్వేల్ జూలై 18:**

తెలంగాణలోనే అతిపెద్ద స్వీట్స్ తయారీ కేంద్రంగా పేరుగాంచిన ములుగు మండలం లోని బండతిమ్మాపూర్‌లోని ఆల్మండ్ హౌస్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని భారతీయ స్వీట్స్ & నమ్‌కీన్ పరిశ్రమకు చెందిన 350 మందికి పైగా ప్రతినిధులు సందర్శించారు. 'వరల్డ్ మిఠాయి & నమ్‌కీన్ కన్వెన్షన్ (WMNC) పర్చేసింగ్-2026'లో భాగంగా జరిగిన ఈ పర్యటనలో ప్రతినిధులు ఉత్పత్తి, నాణ్యత నియంత్రణ, ప్యాకేజింగ్, స్టోరేజ్, డిస్పాచ్ విభాగాలను పరిశీలించి, అంతర్జాతీయ స్థాయి పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాలు, ఆధునిక తయారీ విధానాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆల్మండ్ హౌస్ సీఈఓ చైతన్య ముప్పాల మాట్లాడుతూ, సాంప్రదాయ రుచిని ఆధునిక సాంకేతికతతో మేళవించి నాణ్యమైన ఉత్పత్తులను అందించడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. పరిశ్రమ ప్రతినిధుల ప్రశంసలు తమ బృందానికి మరింత ప్రోత్సాహాన్నిస్తున్నాయని పేర్కొన్నారు.




## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**జయభేరి, తుర్కపల్లి, జూలై 18 :**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం. అభినందనీయమని గ్రామ సర్పంచ్ పుట్ట సాయిలు ముదిరాజ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇండియన్ ఇమ్మోలాజికల్ ఫార్మా కంపెనీ వారి సహకారంతో లక్ష రూపాయల విలువ గల నోట్ బుక్స్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని దాతలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహకారం అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండబోయిన శ్రీశైలం, వార్డు సభ్యులు కాశబోయిన కనకమ్మ, చిలక సంతోష, మల్లెబోయిన అశోక్, నారం కృష్ణవేణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ ఆడిట్



**జయభేరి, తుర్కపల్లి, జూలై 18 :**

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని ప్రతినిధి ఎం అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు బండారి సత్యం తెలిపారు. తనిఖీలో భాగంగా పాఠశాల పరిసరాలను పరిశీలించడంతో పాటు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను, రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థులతో సమావేశమై విద్యాబోధన గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తునికి లక్ష్మీరామిరెడ్డి, ఏఏపీసీ చైర్మన్ లక్ష్మీనరసమ్మ, ఉపాధ్యాయులు ఎల్.గీత, ఎం.శ్రీనివాస్, షేక్ బికం సాహెబ్, కచ్చి గళ్ళ మల్లయ్య, సిహెచ్.విజయ్ కుమార్, ఎన్.వసంత, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ



**జయభేరి, తుర్కపల్లి, జూలై 18 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం హెచ్ అండ్ హెచ్ సంస్థ వారు స్పోర్ట్స్ డ్రెస్సును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కృష్ణారావు ,చిత్రలేఖ లు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోముల వెంకటేశం ,సంస్థ ప్రతినిధులు సతీష్, ఆరాధన, తరుణ్, మాధవి, శివ, వీరభద్ర రావు, కృష్ణకుమారి, ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు రాధిక, మీనా దేవి, రమేష్, రజియా సుల్తానా, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ భాగ్యలక్ష్మి, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయం

- డా. ఖాళీ ప్రసాద్
- కాంగ్రెస్‌కు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారు

**జయభేరి, పరకాల, జులై 18:**




శనివారం బీజేపీ పరకాల అర్బన్ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని అధ్యక్షులు పార్టీ జెండా ఆవిష్కరించి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో డా.కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసిందని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఓటుతో గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారని, తెలంగాణలో బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, రైతులు, నిరుద్యోగులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ప్రచారాలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయి నుంచే పార్టీని మరింత పటిష్టం చేయాలని, ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతీ లాల్ మాట్లాడుతూ.. ఓటరు సవరణ (సర్ ) కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, బి ఎల్ ఏ 2లు పూర్తి బాధ్యతతో పాల్గొని ఒక్క అర్హుడైన ఓటరును కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని, ప్రతి ఓటరును నమోదు చేయించేలా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులను ప్రతి అర్హ రైతు ఖాతాలో జమ చేయాలని, ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రైతులను మోసం చేసే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మాత్రమేనని, తెలంగాణలో కూడా అదే తరహా పారదర్శక, అభివృద్ధి ప్రధాన పాలన కోసం ప్రజలు బీజేపీకి పట్టం కట్టే రోజు ఎంతో దూరంలో లేదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణ చారి, ఆకుల లావణ్య శ్రీధర్, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, జిల్లా కోశాధికారి ఎర్రం రామన్న, నాయకులు దగ్గు విజేందర్ రావు, పట్టణ ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, నాయకులు వేముల సదారాణిఆంజనేయులు, మార్త బిక్షపతి, మార్త రాజభద్రయ్య, దంచనాధుల కిరణ్, కుంటమల్ల గణేష్, ముత్యాల దేవేందర్, బీరం రాజిరెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, మరాఠి నర్సింగరావు, ఆకుల రాంబాబు, ఉడుత చిరంజీవి, పిట్ట కిషోర్,కాగితపు చంద్రమోహన్ చారి, సంగా నరేష్, సాదా మధుకర్, బొచ్చు నరేందర్, తాడిశెట్టి రజనీకాంత్, సారంగ నరేష్, దామ సతీష్, రంతు కుమార్, మంతెన సంతోష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డికి గాయాలు

- ముఖానికి, చేతికి, కాలికి తీవ్ర గాయాలు
- హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో కోలుకుంటున్న సీతా దయాకర్ రెడ్డి
- సీతా దయాకర్ రెడ్డిని పరామర్శించిన నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు

**జయభేరి, దేవరకద్ర :**



తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ హక్కుల చైర్మన్, పాలమూరు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, దేవరకద్ర, మక్తల్ నియోజకవర్గాల దివంగత మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి సతీమణి సీతా దయాకర్ రెడ్డి గుజరాత్ పర్యటనలో తీవ్రంగా గాయపడ్డారు. ఇటీవల గుజరాత్ పర్యటనలో భాగంగా ద్వారక నందని రుక్మిణి దేవాలయం సందర్శిస్తున్న సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అదుపుతప్పి ఆమె మెట్ల మీద నుండి తూలి కింద పడ్డారు. దీంతో చాలా ఎత్తు నుంచి కింద పడటంతో ఆమె ముఖానికి, చేతికి, కాలికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆమెను హుటాహుటిన హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు. సీతా దయాకర్ రెడ్డి ప్రమాదవశాత్తు గాయాలకు గురై చికిత్స పొందుతుండడంతో దేవరకద్ర నియోజకవర్గం, ఆలమూరు జిల్లాలోని ఆమె అభిమానులు ఆసుపత్రికి వెళ్లి సీతా దయాకర్ రెడ్డిని పరామర్శిస్తున్నారు. పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ప్రస్తుతం సీతా దయాకర్ రెడ్డి ఆరోగ్యం మెరుగు మెరుగుపడుతుందని ఆమె అభిమానులు తెలిపారు. సీతా దయాకర్ రెడ్డి గాయపడ్డ విషయం తెలుసుకున్న దేవరకద్ర నియోజకవర్గం లోని ఆమె అభిమానులు ఒక్క ఓక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమె త్వరగా కోలుకోవాలని దేవాలయాలలో పూజలు చేస్తున్నారు.

## ఫార్మా ప్రమాదాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

**జయభేరి, పరవాడ:**




పరవాడ ఫార్మసిటీలో వరస ప్రమాదాలకు కేంద్ర బిందువుగా మారుతుందని ఇప్పటికైనా జరిగిన ప్రమాదాలపై సమగ్ర విచారణ చేసి భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా భద్రత ఆడిట్ నిర్వహించాలని ఫార్మాసిటీ స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో ఫార్మాసిటీలో ప్రమాదాలపై సమగ్ర విచారణ చేయాలని కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని, భద్రతా వైఫల్యాలకు కారణమైన యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ టోరెంటో పరిశ్రమలో నాణ్యమైన చైన్ లేకపోవడం వలన చైన్ తెగి సెల్ఫ్యూరిక్ యాసిడ్ ఎం నాగరాజు కెమిస్ట్ పై పడి తీవ్ర గాయాల గురయ్యాడని అన్నారు. లోహిత్ ఫార్మాలో ఘాడమైన వాయువులు పీల్చిన వెంకటరమణమూర్తి కి తక్షణమే వైద్య సహాయానికి తరలించే ఉంటే వెంటిలేటర్పై వైద్యం పొందే పరిస్థితి ఉండకపోనని పరిశ్రమల భద్రత ప్రమాణాలు లోహిత్ ఫార్మా యాజమాన్యం పాటించడం లేదని అన్నారు. సక్రమమైన మాస్కులు కూడా యాజమాన్యం కార్మికులకి ఇవ్వడం లేదని హెల్మెట్లు రక్షణ పరికరాలు కార్మికులకు ఇవ్వడం లేదని అన్నారు. దక్షిణ ఎనర్జీలో ఇద్దరు కార్మికులతో 24 గంటల పాటు యాజమాన్యం పనిచేయడం వల్ల నిండు ప్రాణాలు పోయాయాని యాజమాన్యాలపై ఇప్పటికైనా భద్రత ఆడిట్ నిర్వహించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. శ్రీ సాయి చందన ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో కార్మికుల సురక్షితంగా బయటపడినప్పటికీ భారీ ప్రమాదం చోటుచేసుకుందని భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమణ, చిన్నారావు, అప్పలరాజు, శేషు, తదితరులు పాల్గొన్నారు

## హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో సర్వైకల్ క్యాన్సర్‌కు దూరం

- 13-15 ఏళ్లలోపు బాలికలు తప్పనిసరిగా వ్యాక్సిన్ తీసుకోవాలి: డాక్టర్ నీరజ్

**జయభేరి, మేడ్చల్ :**



బాలికల్లో భవిష్యత్తులో వచ్చే సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని మేడ్చల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నీరజ్ తెలిపారు. 13 ఏళ్లు నిండిన, 15 ఏళ్లలోపు బాలికలందరూ తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని ఆయన సూచించారు. శనివారం మేడ్చల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని డాక్టర్ నీరజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన సుమారు 200 మంది బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెచ్‌పీవీ వైరస్ వల్ల మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని, చిన్న వయస్సులోనే వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఈ వ్యాధి బారిన పడే అవకాశాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. బాలికల తల్లిదండ్రులు అపోహలకు తావివ్వకుండా అవగాహన పెంచుకుని తమ కుమార్తెలకు వ్యాక్సిన్ వేయించాలని కోరారు. మేడ్చల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మేడ్చల్ సివిల్ ఆస్పత్రిలో కూడా హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే సుస్థిర పాలన సాధ్యం

- తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్, జోగులాంబ గద్వాల జిల్లా అడ్వైజర్ రాజమూరి శ్రీనివాసులు

**జయభేరి, దేవరకద్ర :**

రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ భారతదేశ ప్రధానమంత్రి అయితేనే దేశంలో సుస్థిరపాలన సాధ్యమవుతుందని ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త విశ్వసిస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్, జోగులాంబ గద్వాల జిల్లా అడ్వైజర్ దేవరకద్ర కు చెందిన టి.సి.శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని పేర్కొన్నారు. దీనికిగాను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారి పక్షాన నిలబడాలన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి చేరవేయాలన్నారు. క్రమశిక్షణతో, ఐక్యతతో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ రాబోయే రోజుల్లో భారత దేశ ప్రధానమంత్రి కావాలన్న లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచడం అన్నదే రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత అంశం అన్నారు. అలాగే రైతులకు ఎక్కువ మద్దతు, వ్యవసాయానికి ప్రోత్సాహం కూడా అందులో ప్రధానాంశం అన్నారు. విద్యా, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెంచడం అందులోని ఓ లక్ష్యం అన్నారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణపై దృష్టి పెట్టడం అందులో భాగమన్నారు. చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు సహాయం చేయడం కూడా అందులో ఒక భాగమన్నారు. రాహుల్ గాంధీ ఎప్పుడు ప్రజల సమస్యల కోసం పోరాడే నాయకుడని ఆయన అన్నారు. రైతుల హక్కులు, యువతకు ఉద్యోగాలు, మహిళల సాధికారత, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలపై నిరంతరం ఆయన తన స్వరం వినిపిస్తున్నారన్నారు. దేశంలోని ప్రతి వర్గ ప్రజలకు సమాన అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో ఆయన పనిచేస్తూ ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతున్నందున ప్రజల ఆశీర్వాదంతో రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి అవుతారని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ప్రగాఢ విశ్వాసమన్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం మరింత అభివృద్ధి, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల దిశగా ముందుకు సాగుతుందని కార్యకర్తలు నమ్ముతున్నారని రాజమూరి శ్రీనివాసులు అన్నారు.

## మామ ప్రైవేట్ భాగాన్ని కోసిన కోడలు

ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో సంచలన ఘటన చోటుచేసుకుంది. గత రెండేళ్లుగా తన మామ అత్యాచారానికి పాల్పడుతున్నాడని ఓ మహిళ ఆరోపించింది. భర్త ఇంట్లో లేని సమయంలో మామ మరోసారి వేధించడానికి ప్రయత్నించగా, ఆమె బ్లేడ్‌తో అతని ప్రైవేట్ భాగాన్ని కోసేసింది. అతడి కేకలు విన్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఇద్దరినీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మైసమ్మగూడలో యథేచ్ఛగా అక్రమ నీటి దందా

- చెరువు ఎఫ్‌టీఎల్‌లో బోర్ల తవ్వకాలు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- ట్యాంకర్లతో నీటి తరలింపు
- చోద్యం చూస్తున్న అధికారులు

**జయభేరి, మేడ్చల్ :**



వేసవి ప్రారంభంలోనే ఎండలు దంచికొట్టడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో వేసవిలో తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతోంది. ప్రజల తాగునీటి అవసరాలను కొందరు వ్యాపారంగా మార్చుకుంటున్నారు. అక్రమార్జనే ధ్యేయంగా అనధికార బోర్లు ఏర్పాటు చేసి ప్రజలను దోచుకుంటున్నారు. ఒక్కో పాయింట్ ద్వారా రోజుకు పది నుంచి ముప్పై ట్యాంకర్ల వరకు అక్రమంగా నీటిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ తతంగమంతా ఏ మారుమూల ప్రాంతంలో జరుగుతుందనుకుంటే పొరపాటుపడ్డట్లే ఇది నగర శివారు ప్రాంతమైన మైసమ్మగూడలో యథేచ్ఛగా నీళ్ల వ్యాపారం జోరందుకుంది. కొందరు భూగర్భజలాలు తోడేస్తూ వాల్టా చట్టానికి వ్యతిరేకంగా ట్యాంకర్ల ద్వారా నీటి విక్రయాలు చేస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. నీటి పొదుపును పటిస్తున్నాం, నీటి ఎద్దడిని రాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నాం, వాల్టా చట్టాన్ని పక్కాగా అమలు చేస్తున్నామంటూ అధికారులు ప్రచారం చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అది కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**విచ్చలవిడిగా బోర్ల తవ్వకం**

మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. దీనికీ ప్రధాన కారణం మైసమ్మగూడలో పలు విద్యాసంస్థలు ఉండటంతో ఇక్కడ విద్యార్థి వసతి గృహాలు వందల సంఖ్యలో నిర్మాణాలు జరిగాయి. ఇక్కడ ఏర్పాటు చేసిన బహుళ అంతస్తుల ప్రతి భవనానికి ఒక్కో బోరు తవ్వడంతో ఎండాకాలం రాకముందే నీటి ఎద్దడి మొదలైంది. వేల సంఖ్యలో ఉన్న విద్యార్థులకు అవసరమైన నీటి వసతికి ఉన్న డిమాండ్ ను గమనించిన కొందరు దళారులు వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ ట్యాంకర్ల ద్వారా ఒక్కో హాస్టల్ కు రోజుకు ఐదు చొప్పున నీటిని సరఫరా చేస్తూ క్యాష్ చేసుకుంటున్నారు. పర్యావరణాన్ని కాపాడి భూగర్భజలాల మట్టలు పడిపోకుండా తీసుకునే జాగ్రత్తల్లో భాగాంగా ప్రభుత్వం వాల్టా చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ నిబంధనల ప్రకారం అనుమతి లేనిదే ఇసుక తీయకూడదు, బోర్లు తవ్వకూడదు ఒకవేళ తప్పని పరిస్థితుల్లో వేస్తే బోరు బావికి కనీసం 100 మీటర్ల దూరం మాత్రమే కొత్త బోరు వేయాలని నిభందనలు చెబుతున్నాయి. కానీ మైసమ్మగూడలో పరిస్థితులు చూస్తుంటే వాల్టా చట్టం ఉందా అని అనుమానాలు కలుగుతున్నాయి. మైసమ్మగూడలో రోజుకో భవనం నిర్మాణం చేస్తూ ఎక్కడ చూసినా బోర్ల తవ్వకాల శబ్దాలు వినిపిస్తున్నాయి. ఇది ఇలానే కొనసాగుతూ ఉంటే వచ్చే తరాలకు నీటి కటకటా తప్పదనిపిస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




**వాల్టా చట్టం ఇలా...**

నీరు, భూమి, వృక్షాల సంరక్షణకు రూపొందించిన ప్రత్యేక చట్టాన్ని పక్కాగా అమలు చేయాల్సిన అవసరముంది. వాటర్ ల్యాండ్ ట్రీస్ ఆక్ట్ (వాల్టా)గా రూపొందించిన చట్టాన్ని పట్టించుకోవడం లేదు. ఈ చట్టం బోరు బావులకు సంబంధించిన అనేక నిబంధనలను తయారు చేసింది. ఎవరైనా సరే బోరు బావి తవ్వుకోవాలంటే ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. సర్వే నంబరు ఆధారంగా రెవెన్యూ సిబ్బంది బోరు వేసే ప్రాంతాన్ని పరిశీలిస్తారు. తదుపరి ఆ అప్లికేషన్‌ను భూగర్భ జల వనరుల శాఖకు పంపుతారు. అక్కడి టెక్నికల్ అధికారి సర్వే చేసి ఆ ప్రాంతం లో నీరు పడుతాయని ధృవీకరిస్తే అప్పుడు బోరు వేసుకోవడానికి అనుమతినిస్తారు. ఒక వేళ బావిలో నీరు పడకపోతే ఆ బావిని పూర్తిగా పూడ్చివేయాలి. ఇంత పకడ్బందీగా వాల్టా చట్టం రూపొందించినప్పటికీ పలువురు పట్టించుకోవడం లేదు. ఇంట్లో వేసుకునే బోర్లకు సైతం అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అనుమతులు లేకుండా బోర్ల తవ్వకాలు చేస్తున్న వారిపై రెవెన్యూశాఖ చర్యలు తీసుకుంటుంది.

**చెరువు ఎఫ్‌టీఎల్‌లో బోర్ల తవ్వకాలు..**

మైసమ్మగూడాలో నెలకొన్న నీటి ఎద్దడిని కొందరు నీటి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెరిగిన నీటి డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని కోమటి చెరువు ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిలో ఇష్టానుసారంగా బోర్లు తవ్వి భూగర్భ జలాలను భారీగా తోడేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు ప్రభుత్వం హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చినప్పటికీ, ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో అక్రమ బోర్ల తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెబుతున్నారు. మైసమ్మగూడాలోని మల్లారెడ్డి యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో విద్యార్థుల కోసం పెద్ద సంఖ్యలో హాస్టళ్లు, వసతి గృహాలు ఉండటంతో రోజురోజుకూ నీటి అవసరం పెరుగుతోంది. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ప్రాంతంలోని చాలా బోర్లు ఎండిపోయి తీవ్ర నీటి కొరత ఏర్పడింది. ఈ పరిస్థితిని అవకాశంగా మలుచుకున్న కొందరు దళారులు కోమటి చెరువు పరిసరాల్లో బోర్లు తవ్వి ట్యాంకర్ల ద్వారా ప్రతిరోజూ భారీ మొత్తంలో నీటిని తరలిస్తూ వ్యాపారం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇష్టానుసారంగా భూగర్భ జలాలను తోడేయడం వల్ల నీటి మట్టం మరింత పడిపోతోందని, భవిష్యత్తులో సాధారణ ప్రజలకు కూడా తీవ్రమైన తాగునీటి సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోమటి చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో జరుగుతున్న అక్రమ బోర్ల తవ్వకాలపై వెంటనే విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, చెరువు భూములను పరిరక్షించాలని స్థానిక ప్రజలు జిల్లా యంత్రాంగాన్ని కోరుతున్నారు.

---



## మాజీ మంత్రి జన్మదిన వేడుకల్లో యువ నాయకులు అభిషేక్ నాయక్

**జయభేరి, కొండమల్లేపల్లి :**

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నిర్వహించిన సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ హుజూర్‌నగర్ ఇన్‌చార్జ్ పిల్లుట్ల రఘు తో పాటు పార్టీ కార్యకర్తలతో కలిసి పాల్గొనడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని కొండమల్లేపల్లి బి ఆర్ ఎస్ యువ నాయకులు ఇస్లావత్ అభిషేక్ నాయక్ తెలియజేసినారు.

---

## లారీ ప్రమాదంలో కార్మికుడు ఒకరు మృతి




**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం జేఎన్‌పీసీ పరిధిలోని విష్ణు కెమికల్స్ ఫార్మా కంపెనీ ఆవరణలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు ప్రమాదనికి గురేయ్యి మరణించారు.పరవాడ పోలీస్ శాఖ వారు చెప్పిన వివరాలు ప్రకారం నడుకూరి మదన్ మోహన్ రావు సుమారు ఉదయం సుమారు 05.50 డ్యూటీ కి వెళ్ళి ఉదయం సుమారు 8. 30 గంటల ప్రాంతంలో పార్థసారథి ట్రాన్స్పోర్ట్ కు చెందిన లారీ లోడ్ వేసుకుని కంపెనీలో వేయింగ్ బ్రిడ్జి దగ్గర నుండి రివర్స్ చేస్తూ వెనుక నుండి గుద్దించగా కింద పడిపోయిన అతని పైనుండి లారీ వెనుక చక్రాలు పోవడం వల్ల అతను అక్కడికక్కడే మరణించడం జరిగిందని మృతుని కుమారుడు సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ ఎన్. శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి ఇంక్విస్ట్ అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించడం జరిగిందని అన్నారు.మృతుడు నడుకూరు మదన్ మోహన్ రావు గత 19 సంవత్సరాలుగా విష్ణు కెమికల్స్ లో జూనియర్ సూపర్వైజర్ గా పని చేయుచున్నారని ఫిర్యాదిదారుడైన అతని కుమారుడు సందీప్ అదే కంపెనీలో ఎలక్ట్రిషన్ గా పనిచేయుచున్నారని అని పోలీస్ శాఖ తెలిపింది. ఈయన స్వగ్రామం నడుకూరు గ్రామం వీరఘట్టం మండలం పార్వతీపురం మన్యం జిల్లా కాగా డొంకాడ కాలనీ,అగనంపూడిలో నివాసం ఉంటున్నారని తెలిపారు.అతనికి భార్య ఒక కుమారుడు ఒక కుమార్తెకుమార్తె వివాహితురాలు అయి ఉన్నారు అని తెలిపారు.

---

## ఫార్మా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

- బిజెపి జనతా వారధి కార్యక్రమంలో వినతిపత్రం అందజేసిన మహిళా మోర్చా అధ్యక్షురాలు మడక పార్వతి రమేష్



**జయభేరి, పరవాడ:**

ఫార్మా పరిశ్రమల్లో తరచుగా జరుగుతున్న ప్రమాదాల వలన స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని అందువలన ఫార్మా పరిశ్రమలలోని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని పరవాడ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మడక పార్వతి రమేష్ వినతిపత్రం అందజేశారు. ఫార్మా యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమల నిర్వహణ చేపట్టడం వలన తరచూ ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమంలో స్థానిక ఎంపీ సీఎం రమేష్ కార్యాలయంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె రాము నాయుడులకు ఆమె వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పిల్లా సతీష్, ప్రధాన కార్యదర్శి బంతి కోరు గోవిందరాజు,ఉపాధ్యక్షులు జుత్తక రాము తదితరులు పాల్గొన్నారు.

---

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**జయభేరి, తుర్కపల్లి, జూలై 18 :**

తుర్కపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామంలో సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ రాగుల లక్ష్మీ రామచంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 10 లక్షల రూపాయలు మంజూరు కావడంతో అట్టి నిధులతో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపరిచే విధంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లపు యాదలక్ష్మి రాములు, వార్డు సభ్యులు గుర్రాల ప్రశాంత్, డాగ్ నాగేష్, మోర శ్రీను ,మోర శిరీష, మోర విజయలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు

---



## చేపల వేటకు వెళ్లి ఐదుగురు మృతి

**జయభేరి, రాజమండ్రి జూలై 18 :**

ఏపీలో చేపల వేటలో మరో విషాదం నెలకొంది. గోదావరిలో చేపల వేటకు వెళ్లిన ఐదుగురు ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందారు. పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో చేపలు పడుతున్న క్రమంలో నీటి లోతు ఎక్కువగా ఉన్న చోట నీట మునగడంతో విషాదం చోటు చేసుకుంది. చేపల వేటకు వెళ్లి ఐదురుగు చనినపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మృతులలో ముగ్గురు మహిళలు ఉండగా, ఇద్దరు పురుషులు ఉన్నారు. మృతులంతా గొమ్ముకొత్తగూడెం గ్రామానికి చెందిన తుర్రం భారతి (40), ఊకె సుశీల (37), లక్ష్మి (37), భానుబోయిన బాలరాజు (38), ఊకె రమేష్ (38)గా గుర్తించారు. మత్స్యకారులు నీట మునిగిన ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కొంత సమయం గాలించిన తరువాత వీరి మృతదేహాలను బయటకు తీశారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు ప్రాణాలు కోల్పోవడంతో గొమ్ముకొత్తగూడెంలో విషాద వాతావరణం కనిపిస్తోంది.జూలై 1, 2026న విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ నుండి చేపల వేటకు వెళ్లిన ఆరుగురు మత్స్యకారులు గల్లంతయ్యారు. మొత్తం ఏడుగురు మత్స్యకారులు బోటులో సముద్రంలోకి చేపల వేటకు వెళ్లారు. జూలై 4న వాతావరణం అనుకూలించడం లేదని వారు తిరిగి వస్తుండగా, బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా సముద్రం అల్లకల్లోలంగా మారింది. ఇంజిన్ వైఫల్యం, బలమైన అలల తాకిడికి గంగవరం తీరానికి సమీపంలో ఒక్కసారిగా బోటు బోల్తా పడింది. బోటు యజమాని కారి చిన్న సుమారు 8 గంటలు ఈది, ఒక వాణిజ్య నౌక సహాయంతో ప్రాణాలతో బయటపడగా, మిగిలిన ఆరుగురు మత్స్యకారులు గల్లంతు కావడం తీవ్ర విషాదాన్ని నింపింది. నేవీ, కోస్ట్‌గార్డ్, మెరైన్ పోలీసులు 72 గంటలకు పైగా విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ మత్స్యకారుల ఆచూకీ లభించకపోవడంతో ఆరుగురు మరణించినట్లు నిర్ధారించింది. ఈ ఘటనలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. మంత్రి కొల్లు రవీంద్ర బాధితులను పరామర్శించి వారికి అండగా ఉంటామన్నారు.

---

## యువ సంగ్రామ సభకు గుండ్లపోచంపల్లి నుంచి భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

**జయభేరి, మేడ్చల్, జూలై 18:**



సరూర్‌నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ యువ సంగ్రామ సభకు మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గుండ్లపోచంపల్లి నుంచి రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో యువకులు, పార్టీ నాయకులు తరలివెళ్లారు. ప్రత్యేక వాహనాల్లో సభకు చేరుకున్న కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్దుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నిరంతరం కృషి చేశారని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, రైతులు, మహిళలు, యువత కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల కోసం కేసీఆర్ మళ్లీ బలమైన నాయకత్వాన్ని అందించాలని ప్రజలు కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, నిరుద్యోగులు, రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి యువత ముందుండాలని, రాష్ట్ర ప్రయోజనాల కోసం కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, భేరి బాలరాజు, హేమంత్ రెడ్డి, చింత పెంటయ్య, బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ గౌడ్, జనార్ధన్ రెడ్డి, బట్టికడి దేవేందర్, రాము యాదవ్, నర్సింగ్ యాదవ్ , ప్రవీణ్ రెడ్డి, డప్పు మహేష్,మధు, సాగర్, ప్రతాప్ రెడ్డి, కృష్ణారెడ్డి, మల్లికార్జున్, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

## ప్రజాస్వామ్య విలువలకు పాఠశాలలే పునాది

- రాఘువేంద్ర గౌడ్

**జయభేరి, మేడ్చల్ :**




సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో కొత్తగా ఎన్నికైన స్కూల్ క్యాబినెట్ లీడర్ల ప్రమాణ స్వీకార (అపాయింట్మెంట్ డే) వేడుకలు శనివారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి రాఘవేంద్ర గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో కలిసి ముఖ్య అతిథి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కొత్తగా ఎన్నికైన స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్‌తో పాటు వివిధ హౌస్‌ల లీడర్లకు బ్యాడ్జీలు ధరింపజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఇలాంటి క్యాబినెట్ ఎన్నికలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందడంతో పాటు నాయకత్వ లక్షణాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు.

లీడర్లుగా ఎన్నికైన విద్యార్థులు తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ, చదువుతో పాటు క్రమశిక్షణ, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్నప్పుడే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగగలరని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి విలువలతో కూడిన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సెయింట్ ఆన్స్ హైస్కూల్ యాజమాన్యాన్ని, ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఎల్బీనగర్ లోక్ అదాలత్‌లో 95 కేసులు పరిష్కారం

- **రంగారెడ్డి జిల్లా కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్. ఎన్ఐ యాక్ట్‌కు చెందిన 95 కేసులను రాజీ ద్వారా పరిష్కరించిన న్యాయాధికారులు.**

**జయభేరి, ఎల్బీనగర్ :**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (TSLSA) ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రంగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఎన్ఐ యాక్ట్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించారు.Geographic Reference జిల్లా వ్యాప్తంగా 15 ప్రత్యేక బెంచీలు ఏర్పాటు చేసి, ఎన్ఐ యాక్ట్‌కు సంబంధించిన పెండింగ్ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో 95 కేసులు రాజీ ద్వారా పరిష్కరించబడ్డాయి.

## కొత్తపేట కుబేరా సిల్క్స్ 5వ బ్రాంచ్ ప్రారంభం

- **బ్రాంచ్‌ను ప్రారంభించిన నటి నిహారిక కొణిదెల**
- **పట్టు చీరలపై భారీ ఆఫర్లు. ఒకటి కొంటే ఒకటి ఉచితం**



**జయభేరి, ఎల్బీనగర్ :**

తెలంగాణలో పట్టు చీరలు, బ్రైడల్ కలెక్షన్స్, డిజైనర్ చీరలకు ప్రసిద్ధి చెందిన కుబేరా సిల్క్స్ తన 5వ బ్రాంచ్‌ను కొత్తపేట్ మెయిన్ రోడ్ లో ప్రముఖ నటి నిహారిక కొణిదెల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిహారిక కొణిదెల మాట్లాడుతూ కుబేరా సిల్క్స్ కలెక్షన్స్ తనకు ఎంతో ఇష్టమని, అన్ని వెరైటీలు, అన్ని కలర్స్ ఎప్పుడూ రెడీగా ఉంచుకుంటానని తెలిపారు. ప్రతి అకేషన్‌కు చీరలనే కట్టుకోవడానికి ఇష్టపడతానని, కుబేరా సిల్క్స్ మరిన్ని బ్రాంచీలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## హయత్ నగర్ పరిధిలో వరుస దొంగతనాలు

- **భయంలో కాలనీవాసులు!**
- **హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస చోరీలు, స్నాచింగ్ కలకలం. తొర్రూరు సూర్యనగర్, సదాశివ ఎన్‌క్లేవ్‌లలో దొంగతనాలు. ప్రజల ఆందోళన.**



**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస చోరీలు స్నాచింగ్ తో భయాందోళనలో ప్రజలు. తొర్రూరు సూర్యనగర్ లో వరుసగా రెండు ఇండ్లలో చోరీ. నగదు,నగలు అపహరణ. రెండు నెలల వ్యవధిలో ఇదే కాలనీ లో 4 సార్లు దొంగలు పడ్డారు అని కాలనీ వాసుల ఆందోళన. 10 రోజుల వ్యవధిలో సదాశివ ఎన్క్లేవ్ లో చోరీ,పెద్ద అంబర్ పేట్ లో స్నాచింగ్.

## హయత్ నగర్ నీలాద్రి ఆసుపత్రిలో దారుణం

- **హైదరాబాద్ హయత్ నగర్ నీలాద్రి హాస్పిటల్‌లో ఘోరం.**
- **ముందస్తు పరీక్షలు లేకుండా ఇంజెక్షన్ ఇవ్వడంతో మిర్యాలగూడకు చెందిన మంజుల(23) అనే మహిళ మృతి.**




**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ నీలాద్రి హాస్పిటల్ లో దారుణం. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మహిళా మృతి. మిర్యాలగూడ కు చెందిన మంజుల(23), ఎలాంటి వైద్య పరీక్షలు చేయకుండా ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు. ఇంజెక్షన్ రియాక్షన్ అయింది అని తెలుసుకుని మరో హాస్పిటల్ కు తరలింపు. వైద్యుల నిర్లక్ష్యంతో మహిళా మృతి చెందింది అని బంధువుల ఆందోళన. హాస్పిటల్ ముందు భారీగా పోలీసుల మోహరింపు. హయత్ నగర్ నీలాద్రి హాస్పిటల్ తరుచు ఇలాంటి ఘటనలు జరుగుతున్న హాస్పిటల్ పై ఎలాంటి చర్యలు తీసుకుని అధికారులు.

# పూర్తయిన ఫ్లైఓవర్‌ను రాజకీయ కారణాలతో ప్రారంభించనీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- **ఫ్లైఓవర్ ప్రారంభం ఆలస్యం కారణంగా వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికే ఒకరు మృతి**
- **కేసీఆర్ హయాంలో పానగల్ బైపాస్, మర్రిగూడ బైపాస్ ఫ్లైఓవర్లకు రూ.50కోట్లు మంజూరు చేసి నిర్మాణాలు 90శాతం పూర్తి**
- **ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై**
- **దేవరకొండ డిండి రోడ్డు నుంచి మైనంపల్లి వరకు 7కోట్లు మంజూరు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం**
- **నల్గొండలో మాజీ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన**
- **కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి మీనాక్షి సెంటర్ లో శంకుస్థాపన**
- **బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన పనులకు శంకుస్థాపన చేయడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎలాంటి పనులు మంజూరు కాలేదు**



**దేవరకొండ :**


మర్రిగూడ బైపాస్ ఫ్లైఓవర్‌ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని దేవరకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని కంచర్ల భూపాల్ రెడ్డికి సంఘీభావం తెలిపారు. ఆయనతో పాటు నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచులు, పట్టణ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, పూర్తయిన మర్రిగూడ బైపాస్ ఫ్లైఓవర్‌ను రాజకీయ కారణాలతో ప్రారంభించడం లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఫ్లైఓవర్ ప్రారంభం ఆలస్యం కావడంతో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికే ఒకరు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పానగల్ బైపాస్, మర్రిగూడ బైపాస్ ఫ్లైఓవర్ల నిర్మాణాలకు రూ.50 కోట్లు మంజూరు చేసి, పనులను సుమారు 90 శాతం వరకు పూర్తి చేశామని తెలిపారు. ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. దేవరకొండ-డిండి రోడ్డు నుంచి మైనంపల్లి వరకు రహదారి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7 కోట్లు మంజూరు చేసిందని, అనంతరం నల్గొండలో మాజీ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి మీనాక్షి సెంటర్‌లో అదే పనులకు శంకుస్థాపన చేశారని, ఇప్పటికీ రోడ్డు పనులు పూర్తికాలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులకే శంకుస్థాపనలు చేయడం తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఎలాంటి అభివృద్ధి పనులను మంజూరు చేయలేదని ఆయన ఆరోపించారు. మర్రిగూడ బైపాస్ ఫ్లైఓవర్‌ను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి, ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ విజ్ఞప్తి చేశారు.

## ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ ఎన్నిక

- **అధ్యక్షులుగా బండారు సుధాకర్(రాము)**
- **ప్రధాన కార్యదర్శిగా మారం భాస్కర్ రెడ్డి**
- **కోశాధికారిగా పంపాటి శ్రీధర్**

**జయభేరి, కొండమల్లేపల్లి :**

శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన ట్రస్టును ఏర్పాటు చేసే క్రమంలో శనివారం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండారు సుధాకర్(రాము), ప్రధాన కార్యదర్శిగా మారం భాస్కర్ రెడ్డి, కోశాధికారిగా పాంపాటి శ్రీధర్ లను పెద్దలు కమిటీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొండమల్లేపల్లి పట్టణం లోని హైదరాబాదు రోడ్డులో గల మల్లెల గట్టు పై శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని స్వర్గీయ దివంగత నేత కుంభం పుల్లారెడ్డి సుజాతమ్మలు నిర్మించారు. ఈ పుణ్యక్షేత్రానికి అర్ధగిరి క్షేత్రంగా నామకరణం చేశారు. తదనంతరం వారి వారసులు కుంభం మనోహర్ రెడ్డి సునీత దంపతులు దేవాలయ శాశ్వత ధర్మకర్తలు ఆలయ అభివృద్ధి కోసం నూతన కమిటీని ఏర్పాటు చేశారు.




ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పెద్దలు కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే వారిని కమిటీలో తీసుకోవాలన్నారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీ ప్రకటిస్తామని నూతనంగా ఎన్నికైన సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దేవాలయ ట్రస్ట్ అధ్యక్షులు బండారు సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారం భాస్కర్ రెడ్డి, కోశాధికారి పాంపాటి శ్రీధర్ లను ఆలయ శాశ్వత ధర్మకర్త కుంభం మనోహర్ రెడ్డి తో పాటు పలువురు పెద్దలు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అలంపల్లి నరసింహ, మాజీ ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి,నాయిని మాధవరెడ్డి, మారం రవీందర్ రెడ్డి, జాలె నరసింహారెడ్డి, కేసాని లింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, ఊట్కూరి వేమన్ రెడ్డి, చెట్లపల్లి శ్రీనివాస్, నూతన గంటి ఈశ్వర్, దాచేపల్లి నరేందర్, తడకమళ్ళ శ్రీనివాస్, దొడ్డి సుధాకర్, ఎలిమినేటి సాయి, ఏరుకొండ రాము, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**

పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాజీ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి , సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. జగదీష్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఆయనకు దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో జగదీష్ రెడ్డి విశేషకృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఆయన చొరవతోనే ఉమ్మడి జిల్లాకు రెండు మెడికల్ కళాశాలలు మంజూరయ్యాయని



అన్నారు. జిల్లాలో రాజకీయంగా కీలక పాత్ర పోషిస్తూ, ముఖ్యమంత్రి అభ్యర్థిగా చెప్పుకొని తిరిగిన నేతలకు ప్రజా తీర్పుతో ఓటమి చవి చూపించిన నాయకుడు జగదీష్ రెడ్డి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి నేటి వరకు టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) పార్టీకి అంకితభావంతో సేవలందిస్తూ, జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేసి ఉమ్మడి నల్గొండ రూపురేఖలను మార్చిన నాయకుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అని పేర్కొన్నారు. ఆయన పట్టుదల, నాయకత్వం వల్లనే జిల్లాలో ప్రతిపక్ష పార్టీల బలమైన కోటలు కూడా బీటలు వారాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిలియా నాయక్ కౌన్సిలర్లు, సర్పంచులు వార్డ్ మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## SIR ప్రచార రథాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**

చర్లపల్లి డివిజన్ లో BRS పార్టీ సీనియర్ నాయకులు నేమూరి మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన SIR ప్రచార రథాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పకుండా పరిశీలించుకోవాలని సూచించారు. పేరు నమోదు, మార్పులు, చిరునామా సవరణలు, తొలగింపులు వంటి అవసరమైన సేవలను గడువులోగా పూర్తి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తమ ఓటు హక్కును పరిరక్షించుకునేలా అవగాహన కల్పించడమే ఈ ప్రచార రథం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి కుటుంబాన్ని చేరుకుని ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై వివరాలు తెలియజేస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకు ఈ ప్రచార రథం పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## సరూర్ నగర్ వేదికగా కాంగ్రెస్ వంచనను ఎండగట్టిన బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సు

**జయభేరి, ఉప్పల్ :**

యూత్ డిక్లరేషన్ పేరుతో రాష్ట్ర యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మకద్రోహానికి పాల్పడిందని ఆరోపిస్తూ KTR ముఖ్య అతిథిగా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సు ఘనంగా జరిగింది. ఈ సదస్సుకు ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. యువత సమస్యలు, నిరుద్యోగుల ఆవేదనలు, ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నాయకత్వం గళం విప్పగా, పెద్ద సంఖ్యలో యువత, పార్టీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన హామీలపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## యువ సంగ్రామ సదస్సు విజయవంతం

- **ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**జయభేరి, ఉప్పల్ :**


సరూర్‌నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయడంలో ఉప్పల్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన నిరుద్యోగ యువత, విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, యువత హక్కుల కోసం ఐక్యంగా నిలిచి సభను విజయవంతం చేసిన తీరు తెలంగాణ యువశక్తి సంకల్పానికి నిదర్శనం. యువత గొంతును అణచివేయాలనే ప్రయత్నాలు ఎంత చేసినా, వారి ఆకాంక్షలను ఎవ్వరూ అడ్డుకోలేరని ఈ సభ మరోసారి స్పష్టం చేసింది. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయించడం, తెలంగాణ యువతకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం మరింత బలంగా కొనసాగుతుంది. ఈ పోరాటంలో భాగస్వాములైన ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి యువతి, యువకుడికి, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరోసారి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.



# చాక్లెట్ తినాలనిపిస్తోందా?
## మీ శరీరం ఏం చెబుతుందో తెలుసా!

చాలా మంది ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు కార్బోహైడ్రేట్ ఫుడ్ తీసుకోవడానికి ఇష్టపడతారు. ముఖ్యంగా, చాక్లెట్స్, స్వీట్స్, కేక్స్, జ్యూసెస్, బేకరీ ప్రొడక్ట్స్ తినడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు. అలాగే, బయట హోటల్‌కు వెళ్లి లార్జ్ మీల్స్ తినడం చేస్తుంటారు. వీటిలో శాచురేటెడ్ ఫ్యాట్స్, ట్రాన్స్ ఫ్యాట్స్ కంటెంట్ ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, ఒత్తిడి కారణంగా ఎక్కువ ఆహారం తీసుకోవడం వల్ల రకరకాల మెటబాలిక్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందట. ఒత్తిడి కారణంగా తింటుంటే, ఆ ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం, క్రమం తప్పని వ్యాయామం సహాయపడతాయని అంటున్నారు. కొన్ని అలవాట్ల వల్ల ఈ ఎమోషనల్ ఈటింగ్ చేస్తారట. ఎలాగంటే, రోజూ ఒక చాక్లెట్ తినే అలవాటు ఉండటం, ఎవరైనా తింటుంటే తినాలనిపించడం వంటివి ఎమోషనల్ ఈటింగ్ ను ట్రిగ్గర్ చేస్తాయంటున్నారు నిపుణులు. బోర్ కొట్టినప్పుడు ఆకలి లేకున్నా తినడం కూడా ఎమోషనల్ ఈటింగ్ కిందకే వస్తుందని చెబుతున్నారు. ఆహారం విషయంలో ఇతరుల ప్రభావం పడి ఇలా తింటుంటారు. కొన్నిసార్లు ఏ పని లేక టైం పాస్ చేయడానికి ఏదో ఒకటి నోట్లో వేసుకుంటారు. ఇలాంటి పరిస్థితులు కూడా ఎమోషనల్ ఈటింగ్ ను ట్రిగ్గర్ చేస్తాయట. భోజనాల మధ్యలో ఏదైనా తినాలనిపిస్తే, తాజా పండ్లు, నట్స్ లేదా వెన్న లేని పాప్‌కార్న్ వంటి ఆరోగ్యకరమైన చిరుతిండిని ఎంచుకోమని సూచిస్తున్నారు. ఎమోషనల్ ఈటింగ్ వల్ల శరీరానికి అదనపు క్యాలరీలు చేరి శరీరంలో ఫ్యాట్ పెరిగిపోతుంది. దీనివల్ల డయాబెటిస్, గుండె సమస్యలు వచ్చే రిస్క్ ఎక్కువని హెచ్చరిస్తున్నారు. ఎమోషనల్ ఈటింగ్ ను తగ్గించుకోవడానికి ముందుగా భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవాలట. ఒత్తిడిగా ఉన్నప్పుడు ఎక్కువగా ఆహారం తీసుకోకుండా మ్యూజిక్ వినడం, ఫ్రెండ్స్‌తో మాట్లాడటం, వాకింగ్ వంటివి అలవాటు చేసుకోవాలి. దీని వల్ల ఒత్తిడి తగ్గి, ఎమోషనల్ ఈటింగ్ కంట్రోల్ అవుతుంది. అలాగే, తాజా పండ్లు, ఫైబర్ ఎక్కువ ఉండే కూరగాయలు, నట్స్, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, గ్రీన్ టీ, సూప్స్ లాంటివి తీసుకోవాలట. మీ అవగాహన కోసం మేం ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. సందేహాలున్న వారు మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడం మంచిది. వైద్య చికిత్సకు ఇది ఏ మాత్రం ప్రత్యామ్నాయం కాదు.





# జిమ్ మంచిదా? యోగా బెటరా..?
## నిపుణులు ఏం చెబుతున్నారంటే!

ప్రస్తుత కాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండె జబ్బులు, హార్ట్ ఎటాక్ ప్రమాదాలు వేగంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గుండెను పదిలంగా ఉంచుకోవడానికి వ్యాయామం తప్పనిసరి అని వైద్యులు సూచిస్తున్నారు. అయితే, గుండె ఆరోగ్యానికి జిమ్‌కి వెళ్లి వర్కౌట్లు చేయడం మంచిదా లేక యోగా సాధన చేయడం ఉత్తమమా? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. నిపుణులైన కార్డియాలజిస్టుల ప్రకారం, ఈ రెండూ ఒకదానికొకటి పోటీ కావు..

ఒకదానికి ఒకటి తోడుగా పనిచేసే భాగస్వాములు. ఇంతకీ గుండె ఆరోగ్యానికి జిమ్ లేదా యోగా ఏది మంచిది..? నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆరోగ్యకరమైన గుండెను కాపాడుకోవడానికి జిమ్, యోగా రెండూ అవసరమైనవే. అయితే, అవి పనిచేసే పద్ధతులు భిన్నంగా ఉంటాయి. ఒకదానిని మించి మరొకటి ఎంచుకోవడం కంటే, రెండింటినీ మీ ఫిట్‌నెస్ దినచర్యలో చేర్చుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

**వ్యాయామం చేయడం వల్ల గుండెకు కలిగే ప్రయోజనం ఏమిటి?:**

వేగంగా నడవడం, జాగింగ్, సైక్లింగ్, రోయింగ్, స్ట్రెంగ్త్ ట్రైనింగ్ వంటి జిమ్ వ్యాయామాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. క్రమం తప్పని వ్యాయామం గుండెను బలపరుస్తుంది. శరీరమంతటా రక్తాన్ని ప్రసరింపజేయడంలో దాని సామర్థ్యాన్ని పెంచుతుంది. జిమ్ వర్కౌట్లు గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తాయి. అవి బరువును అదుపులో ఉంచడంలో కూడా సహాయపడతాయి. తద్వారా గుండె జబ్బులు, పక్షవాతం వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

అవి స్టామినా, ఓర్పును కూడా పెంచుతాయి. క్రమం తప్పని కార్డియో వ్యాయామాలు గుండెను బలపరుస్తాయని, శరీరమంతటా ఆక్సిజన్‌తో కూడిన రక్తాన్ని పంప్ చేసే ప్రక్రియను సులభతరం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

**గుండెకు యోగా ఎందుకు ముఖ్యం?:**

యోగా శరీర సౌలభ్యాన్ని మెరుగుపరచడం, సరైన శ్వాస, సమతుల్యతను కాపాడుకోవడం, మానసిక ప్రశాంతతపై దృష్టి పెడుతుంది. కార్డియో వ్యాయామాల వలె యోగా ఏరోబిక్ ఫిట్‌నెస్‌ను అందించనప్పటికీ, ఇది గుండె ఆరోగ్యానికి అనేక ఇతర విధాలుగా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది.

యోగా ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఒత్తిడి హార్మోన్లను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది శరీర సౌలభ్యాన్ని, భంగిమను మెరుగుపరుస్తుంది. శ్వాస సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది. గుండె జబ్బులకు ఒత్తిడి ఒక ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. యోగా మనస్సును, నాడీ వ్యవస్థను ప్రశాంతపరచడం ద్వారా ఈ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

**కేవలం యోగా చేయడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉండగలదా?:**

యోగా వల్ల అనేక శారీరక, మానసిక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, గుండె సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరచడానికి అవసరమైన ఏరోబిక్ వ్యాయామాన్ని కేవలం యోగా మాత్రమే శరీరానికి అందించదని నిపుణులు అంటున్నారు. నిపుణుల ప్రకారం, ఆరోగ్యంగా ఉన్నవారు ప్రతి వారం కనీసం 150 నిమిషాల పాటు వేగంగా నడవడం, జాగింగ్ లేదా సైక్లింగ్ వంటి మధ్యస్థ తీవ్రత గల వ్యాయామం చేయాలి. మెరుగైన ఫిట్‌నెస్, గుండె ఆరోగ్యం కోసం యోగాను ఇతర శారీరక కార్యకలాపాలతో కలిపి చేయడం కూడా ముఖ్యం.

**గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఎలాంటి వ్యాయామం చేయాలి?:**

జిమ్, యోగాలో ఒకదాన్ని ఎంచుకోవాల్సిన అవసరం లేదని హృద్రోగ నిపుణులు చెబుతున్నారు. మీ ఫిట్‌నెస్ దినచర్యలో రెండింటినీ చేర్చుకోవడం ఉత్తమం.

ఒక సమతుల్య ఫిట్‌నెస్ ప్రణాళికలో వేగంగా నడవడం, జాగింగ్, సైక్లింగ్ లేదా ఈత వంటి ఏరోబిక్ వ్యాయామాలు, వారానికి కనీసం రెండు రోజులు శక్తి శిక్షణ, కోలుకోవడానికి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా ఉంటాయి. ప్రతిరోజూ సాగదీసే (స్ట్రెచింగ్), శ్వాస వ్యాయామాలను కూడా చేర్చుకోవాలి. ఈ దినచర్య గుండె ఆరోగ్యాన్ని, కండరాల సౌలభ్యాన్ని, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది.



# జిమ్, డైటింగ్ అవసరం లేదు

**ఈ చిన్న మార్పులతో బరువు తగ్గడం చాలా ఈజీ..**

**బరువు తగ్గాలని జిమ్‌లలో చేరి అలసిపోతున్నారా? కడుపు మార్చుకుని డైటింగ్స్ చేస్తున్నా ఫలితం లేదా? అయితే అస్సలు టెన్షన్ వద్దు.. వెయిట్ లాస్ అవ్వడానికి కఠినమైన రూల్స్ అవసరం లేదంటున్నారు నిపుణులు. మన రోజువారీ అలవాట్లలో చేసుకునే 3 చిన్న మార్పులతో ఈజీగా స్లిమ్‌గా ఎలా మారచ్చో ఈ స్టోరీలో తెలుసుకుందాం..**

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో చాలా మందిని వేధిస్తున్న ప్రధాన సమస్య అధిక బరువు. బరువు తగ్గడం కోసం రాత్రి రాత్రికే కఠినమైన డైటింగ్స్ చేయడం, జిమ్‌లలో గంటల తరబడి చెమటలు చిందించడం చేస్తుంటారు. అయితే బరువు తగ్గడానికి కఠినమైన నియమాలు అవసరం లేదని.. మన దైనందిన జీవితంలో చేసుకునే చిన్న చిన్న మార్పులే ఇందుకు ఉత్తమ మార్గమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఒకే రోజులో మ్యాజిక్ జరగదు కాబట్టి లాంగ్ టర్మ్‌లో ఫిట్‌గా ఉండటానికి వైద్య నిపుణులు సూచిస్తున్న ఆ 3 సింపుల్ అండ్ పవర్‌ఫుల్ లైఫ్‌స్టైల్ మార్పులు ఏంటో తెలుసుకుందాం..

### రాత్రి పూట స్వీట్ క్రేవింగ్స్‌కు ఇలా చెక్ పెట్టండి

చాలా మందికి రాత్రి భోజనం చేసిన తర్వాత లేదా అర్ధరాత్రి పూట సడన్‌గా స్వీట్లు, చాక్లెట్లు లేదా కేకులు తినాలనే కోరిక కలుగుతుంది. బరువు పెరగడానికి ఇది ఒక ముఖ్య కారణం. ఈ అలవాటును అదుపు చేయడం చాలా మందికి ఒక పెద్ద సవాలు. అయితే ఇలాంటి సమయాల్లో అధిక క్యాలరీలు ఉండే చాక్లెట్లకు ప్రత్యామ్నాయంగా ప్రకృతి సిద్ధమైన పండ్లను ఎంచుకోవాలని న్యూట్రిషనిస్టులు సలహా ఇస్తున్నారు. ఉదాహరణకు.. ఒక ఆపిల్ ముక్కపై కొద్దిగా నట్స్ బటర్ రాసుకుని తినడం వల్ల శరీరానికి ఎలాంటి హాని జరగదు. పైగా తక్కువ క్యాలరీలతోనే స్వీట్ తినాలనే కోరిక తీరుతుంది.

### డైట్ ప్లాన్ – క్యాలరీల లెక్క

ఆరోగ్యకరమైన వెయిట్ లాస్ కోసం సరైన ఆహార నియమాలతో పాటు రోజువారీ వ్యాయామం సమపాళ్లలో ఉండాలి. ఇందుకోసం మీ రోజువారీ భోజనాన్ని ఇలా ప్లాన్ చేసుకోండి..

**ఉదయపు అల్పాహారం :** బ్రేక్‌ఫాస్ట్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ స్కిప్ చేయకూడదు. ఇది పూర్తిగా, పోషకాలతో నిండి ఉండాలి.

**మధ్యాహ్న భోజనం :** లంచ్ ఎప్పుడూ మితంగా ఉండాలి.

**రాత్రి భోజనం:** డిన్నర్ చాలా తేలికగా, తక్కువ క్వాంటిటీలో ఉండాలి.

ముఖ్యంగా నూనెలో వేయించిన ఫ్రైలు, కొవ్వు పదార్థాలను పక్కన పెట్టి.. ఆకుకూరలు, కూరగాయలు, గుడ్డు తెల్లసొన వంటి ప్రోటీన్, ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

### ఒకే రోజులో మార్పు రాదు.. కన్సిస్టెన్సీ ముఖ్యం

శరీరంలో మార్పులు అనేవి ఒకే రోజులో లేదా ఒకే రాత్రిలో జరిగిపోవు. అందుకే నెలకు 10 కిలోలు తగ్గాలి లాంటి భారీ లక్ష్యాలు పెట్టుకోకుండా.. వారంతపు ప్రాతిపదికన చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలి. ఎప్పుడో ఒకసారి వ్యాయామం చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. నిరంతరాయంగా, ప్రతిరోజూ చేసే చిన్నపాటి వ్యాయామం మాత్రమే శరీరంలో మెటబాలిజం రేటును పెంచి, కొవ్వును వేగంగా కరిగిస్తుంది. అలసట పడకుండా ఈ సింపుల్ అలవాట్లను లైఫ్‌స్టైల్‌గా మార్చుకుంటే దీర్ఘకాలిక ఆరోగ్యం మీ సొంతం అవుతుందని వైద్య నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

(గమనిక: ఇక్కడ ఇచ్చిన సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. దీనిని మేము నిర్ధారించడం లేదు. జీవన శైలి, ఆహార మార్పులు చేసుకునే ముందు నిపుణులను సంప్రదించడం మంచిది.)



# అదిరిపోయిన ప్రియాంక లుక్స్..



మహేష్ బాబు సరసన ప్రియాంక మొదటి సారి నటిస్తున్నారు. ఈ మూవీ కోసం ఆమె దాదాపు 14 నెలల నుంచి షూటింగ్ లో పాల్గొంటున్నారు. ఇందులో అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ చేసినట్లు ఆమె చెప్పారు. అలాగే ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడిగా మహేష్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ప్రపంచంతోపాటు కాలాల్ని చుట్టేసే సాహిసికుడి కథగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు జక్కన్న. బాహుబలి, ఆర్ఆర్ఆర్ తర్వాత వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద మరోసారి సరికొత్త సంచలనం సృష్టించేందుకు రెడీ అయ్యారు రాజమౌళి. కొన్ని నెలలుగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను ఏప్రిల్ 7న రిలీజ్ చేయనున్నారు. ఈ ఏడాది అక్టోబర్ నాటికి షూటింగ్ కంప్లీట్ చేసి ప్రమోషన్స్ షూరు చేయనున్నారు. ప్రియాంక చోప్రా.. ఇప్పుడు గ్లోబల్ స్టార్. హిందీలో అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగిన ఆమె.. 2000లో ప్రపంచ సుందరిగా కిరీటాన్ని అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో క్రేజ్ సొంతం చేసుకున్నారు. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే.. 2018 డిసెంబర్ లో అమెరికన్ సింగర్, నటుడు నిక్ జోనాస్ ను వివాహం చేసుకున్నారు ప్రియాంక. వీరికి సరోగసి ద్వారా మాల్తీ మేరీ చోప్రా అనే అమ్మాయి జన్మించింది.



## థియేటర్లలో నిరాశ.. 'ది రాజా సాబ్'కు 17.5 మిలియన్ వ్యూస్

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్' థియేటర్లలో ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయినా, ఓటీటీలో మాత్రం సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రముఖ మీడియా కన్సల్టింగ్ సంస్థ ఓర్మాక్స్ స్ట్రీమ్‌వ్యూ విడుదల చేసిన 2026 తొలి ఆరు నెలల నివేదికలో ఈ చిత్రం భారతదేశంలో అత్యధిక వ్యూస్ సాధించిన సౌత్ ఇండియన్ సినిమాగా అగ్రస్థానంలో నిలిచింది. థియేట్రికల్ రిలీజ్ సమయంలో మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, డిజిటల్ ప్లాట్ ఫామ్‌లో మాత్రం ప్రేక్షకులు ఈ చిత్రానికి భారీ ఆదరణ చూపించారు. జియోహాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్‌కు వచ్చిన 'ది రాజా సాబ్' ఏకంగా 17.5 మిలియన్ వ్యూస్ సాధించి, ఈ ఏడాది తొలి అర్ధభాగంలో అత్యధికంగా వీక్షించిన సౌత్ సినిమా అనే ఘనతను సొంతం చేసుకుంది. ఓర్మాక్స్ విడుదల చేసిన టాప్ 10 జాబితాలో మలయాళ చిత్రాలు నాలుగు స్థానాలు దక్కించుకుని తమ సత్తా చాటగా, తెలుగు నుంచి 'ది రాజా సాబ్', 'అగ్లీ స్టోరీ', 'అఖండ 2', 'అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి' చిత్రాలు చోటు దక్కించుకున్నాయి. తమిళం నుంచి 'బ్లాస్ట్', 'యూత్' సినిమాలు కూడా ఈ జాబితాలో నిలిచాయి. అయితే అన్ని చిత్రాలను వెనక్కి నెట్టి ప్రభాస్ సినిమా అగ్రస్థానంలో నిలవడం విశేషం.దర్శకుడు మారుతి తెరకెక్కించిన ఈ హారర్‌కామెడీ చిత్రంలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటించారు. థియేటర్లలో ఆశించిన ఫలితం రాకపోయినా, ఓటీటీలో లభించిన ఈ భారీ ఆదరణ ప్రభాస్‌కు డిజిటల్ ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌ను మరోసారి చాటిచెప్పింది. థియేటర్లలో మిశ్రమ ఫలితం అందుకున్న సినిమా.. ఓటీటీలో మాత్రం రికార్డు స్థాయి వ్యూస్ సాధించి నంబర్ వన్ స్థానాన్ని దక్కించుకోవడం ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇక ప్రభాస్ ప్రస్తుతం ఫౌజీ చిత్రంతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతుంది. ఈ సినిమా తర్వాత సలార్ 2, కల్కి 2, స్పిరిట్ వంటి చిత్రాలు చేయనున్నాడు.

## పెద్ది తర్వాత కొత్త సినిమాకు జాన్వీకపూర్ గ్రీన్ సిగ్నల్..!



దేవర సినిమాతో టాలీవుడ్‌కు గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది బాలీవుడ్ భామ జాన్వీకపూర్. ఈ చిత్రం జాన్వీకపూర్ కు ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. రీసెంట్‌గా రాంచరణ్‌తో కలిసి నటించిన పెద్ది బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ మూవీ కూడా జాన్వీకపూర్‌కు అంతగా కలిసి రాలేదు. పెద్దిలో జాన్వీకపూర్‌కు సంబంధించిన కొన్ని సన్నివేశాలపై తీవ్రస్థాయిలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. భవిష్యత్‌లో ఇలాంటి పాత్రలు చేయొద్దంటూ పలువురు నెటిజన్లు జాన్వీకపూర్‌కు సూచించారు. అయితే జాన్వీకపూర్ నెక్స్ట్ ఎలాంటి ప్రాజెక్టు చేయబోతుందా..? అని ఆసక్తిగా చర్చించుకుంటున్నఅభిమానులు, మూవీ లవర్స్ కోసం క్రేజీ న్యూస్ నెట్టింట వైరల్ అవుతోంది. Pagglait ఫేం ఉమేశ్ బిస్ట్‌డైరెక్టర్‌తో కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది జాన్వీకపూర్. బాలాజీ మోషన్ పిక్చర్స్, సిఖ్య ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఏక్తాకపూర్, గునీత్ మోంగా ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ వచ్చే అక్టోబర్‌నవంబర్‌లో సెట్స్‌పైకి వెళ్లనుంది. ఉమేశ్ బిస్ట్ The Trial, Gyaarah Gyaarah వెబ్ షోలను డైరెక్ట్ చేశాడు.

# 72వ జాతీయ చలన చిత్ర పురస్కారాల విజేతలు



72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను శనివారం కేంద్రం ప్రకటించింది. 2024లో విడుదలైన చిత్రాలకు ఈ అవార్డులను ఎంపిక చేశారు. ఆదిత్య సుహాస్ జంబాలే దర్శకత్వంలో రూపొందిన 'ఆర్టికల్' 370' చిత్రం జాతీయ ఉత్తమ చిత్రంగా ఎంపికకాగా, ఈసారి జాతీయ ఉత్తమ నటుడు పురస్కారాన్ని ఇద్దరు నటులకు పంచారు. 'భ్రమయుగం' చిత్రానికి గాను మలయాళ అగ్ర నటుడు మమ్ముట్టి, 'చందూ ఛాంపియన్' చిత్రానికి గాను కార్తీక్‌ఆర్యన్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఇక 'ఆర్టికల్ 370' చిత్రంలో అద్భుతమైన నటన కనబరచిన యామి గౌతమ్‌ని జాతీయ ఉత్తమనటి అవార్డు వరించింది. తమిళ చిత్రం 'అమరన్'కి దర్శకత్వం వహించిన రాజ్‌కుమార్ పెరియసామి జాతీయ ఉత్తమ దర్శకునిగా విజయబావుటా ఎగురవేశారు. ఈ ఏడాది 9 అవార్డులతో తెలుగు సినిమా జాతీయ స్థాయిలో సత్తా చాటింది. సామాజిక అంశాలను చర్చించిన సినిమాలు ఈ ఏడాది ఎక్కువ అవార్డులను గెలుపొందాయి.

ఇక తెలుగు సినిమాల విషయానికొస్తే.. ఈసారి జాతీయ అవార్డులలో తెలుగు సినిమా ప్రభావం గట్టిగానే కనిపించింది. ప్రభాస్ కథానాయకుడిగా నటించిన 'కల్కి 2898ఏడీ' చిత్రం జాతీయస్థాయిలో ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా నిలవడం విశేషం. ఇదే సినిమా ద్వారా జాతీయ ఉత్తమ ప్రొడక్షన్ డిజైనర్‌గా నితిన్ జిహానీ చౌదరి ఎంపికయ్యారు. యదువంశీ దర్శకత్వంలో నిహారిక కొణిదెల నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రం ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా ఎంపికైంది. జాతీయ స్థాయిలో ఉత్తమ స్క్రీన్‌ప్లే రైటర్‌గా 'పుష్ప 2' సినిమాకు గాను స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఎన్నిక కాగా, 'లక్కీ భాస్కర్' చిత్రానికి అద్భుతమైన సంభాషణలు రాసిన ఆ చిత్ర దర్శకుడు వెంకీ అట్లూరి, జాతీయ స్థాయిలో బెస్ట్ డైలాగ్ రైటర్‌గా అవార్డును గెలుచుకున్నారు. జాతీయ ఉత్తమ బాలల చిత్రంగా నందకిశోర్ ఇమాని దర్శకత్వం వహించిన '35చిన్నకథ కాదు' చిత్రం ఎన్నిక కాగా, ఆ సినిమాలో నటించిన అరుణ్‌దేవ్ పోతుల ఉత్తమ బాలనటుడిగా ఎంపికయ్యాడు. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రానికి మేకప్ అందించిన పి.రవికుమార్ బెస్ట్ మేకప్ ఆర్టిస్టుగా జాతీయ అవార్డును గెలుచుకున్నారు.

ఉత్తమ చిత్రం : ఆర్టికల్ 370 (హిందీ)
ఉత్తమ ప్రజాదరణ చిత్రం: కల్కి 2898ఏడీ (తెలుగు)
ప్రాతీయ ఉత్తమ తెలుగు చిత్రం : కమిటీకుర్రోళ్లు
ఉత్తమ బాలాల చిత్రం : 35చిన్నకథ కాదు (తెలుగు)
ఉత్తమ నటుడు: మమ్ముట్టి (భ్రమయుగం), కార్తిక్ ఆర్యాన్ (చందూ ఛాంపియన్)
ఉత్తమ నటి: యామి గౌతమ్ (ఆర్టికల్ 370)
ఉత్తమ దర్శకత్వం: రాజ్‌కుమార్ పెరియసామి (అమరన్)
ఉత్తమ సహాయ నటి: సచన సమిదాస్ (మహారాజ)
ఉత్తమ సహాయ నటుడు: సంజయ్ మిశ్రా (భక్షక్)
ఉత్తమ తొలిచిత్ర దర్శకుడు : రణ్‌దీప్ హుడా (స్వాతంత్ర్య వీర్ సావార్కర్)
ఉత్తమ కథనం: సుకుమార్ (పుష్ప 2) (తెలుగు)
ఉత్తమ సంభాషణలు: వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్) (తెలుగు)
ఉత్తమ నేపథ్య సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్ (అమరన్)
ఉత్తమ సంగీతం (పాటలు) : శశ్వాంత్ సచ్‌దేవ్ (ఆర్టికల్ 370)
ఉత్తమ మేకప్ : పి.రవికుమార్ (కమిటీ కుర్రోళ్లు) (తెలుగు)
ఉత్తమ బాలనటుడు : అరుణ్‌దేవ్ పోతుల (35చిన్నకథకాదు) (తెలుగు)



## బిగ్ హిట్ కోసం భారీ ప్లాన్..!

మిస్టర్ బచ్చన్ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన భాగ్యశ్రీ బోర్సే.. రీసెంట్‌గా అఖిల్ మూవీ 'లెనిన్'తో తొలి సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. భారతి పాత్రలో ఆమె నటనకు ఆడియన్స్ ఫిదా అయ్యారు. లెనిన్ సక్సెస్ తరువాత ఏమాత్రం గ్యాప్ తీసుకోకుండా.. తమిళంలో శివకార్తికేయన్‌తో 'సీయోన్' సినిమా చేస్తున్నారు. తెలుగులో కూడా కొత్త కథలు వింటూ నెక్స్ట్ ప్రాజెక్ట్ సెట్ చేసే పనిలో ఉన్నారు భాగ్యశ్రీ. భాగ్యశ్రీ బాటలో నెక్స్ట్ హిట్ అందుకోవడానికి రెడీ అవుతున్నారు మమితా బైజు. 'ప్రేమలు' తో ఓవర్ నైట్ స్టార్ అయిన మమితా.. సూర్యతో 'విశ్వనాథ్ అండ్ సన్స్', విజయ్‌తో 'జన నాయగన్' లాంటి భారీ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలతో బిగ్ హిట్ అందుకొని తెలుగు ఆడియెన్స్‌కు మరింత దగ్గర అవ్వాలనుకుంటున్నారు. మరో వైపు కయాదు లోహార్ కూడా అప్‌కమింగ్ మూవీస్ మీదే ఆశలు పెట్టుకున్నారు. పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్'తో బిగ్ హిట్ గ్యారెంటీ అన్న నమ్మకంతో ఉన్నారు. ఒకప్పుడు టాలీవుడ్‌లో గొల్డెన్ లెగ్‌గా పేరు తెచ్చుకున్న సంయుక్త మీనన్, ఆ తరువాత స్లో అయ్యారు. ఈ గ్యాప్‌ను కవర్ చేసేలా 'స్వయంభూ', 'స్లమ్ డాగ్: 33 టెంపుల్ రోడ్', 'ది బ్లాక్ గోల్డ్' మూవీస్‌తో వరుసగా ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఈ సినిమాల్లో ఏ ఒక్క మూవీ సూపర్ హిట్ అయినా... టాలీవుడ్ స్క్రీన్ మీద మళ్లీ సంయుక్త టైమ్ స్టార్ట్ అవుతుంది. మరి వీళ్లలో ఎవరు అనుకున్న టార్గెట్ రీచ్ అవుతారో చూడాలి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**